RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:37 SATURDAY,JUNE 6,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :37 శనివారం, జూన్ 6, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# వట్టెం పంప్ హౌస్ మూడో లిఫ్ట్‌ను సందర్శించిన సీఎం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను రెండు రోజుల పాటు పరిశీలించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామం వద్ద ఉన్న వట్టెం పంపు హౌస్ మూడో లిఫ్టును సందర్శించారు. ఎస్ జె ఆర్ పిఆర్ఎల్ఐఎస్ ( పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

- మిగతా2లో

## హైటెక్స్‌లో థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

హైటెక్స్‌లో థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్ నేతృత్వంలో హైదరాబాద్ లోని హైటెక్స్ హాల్ నెంబర్ 4 లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శన,విక్రయ కేంద్రాన్ని - మిగతా2లో

## మళ్లీ యుద్ధం ప్రకటించడానికి అదే మంచి కారణమవుతుంది: ట్రంప్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ గనుక అమెరికా సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడితే, ఆ దేశంపై మళ్లీ పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రకటించడానికి అది బలమైన కారణంగా మారుతుందని - మిగతా2లో



## భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ఆఫర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ఐదో తరం ఫైటర్ జెట్స్‌ను సమకూర్చుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్న నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్‌యూ-57 యుద్ధ విమానాన్ని భారత్‌తో కలిసి సయుక్తంగా తయారు చేసేందుకు తాము సిద్ధమేనని అన్నారు. ఈ ఫైటర్ జెట్‌కు సంబంధించి కీలక సాంకేతికతలను కూడా భారత్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మీడియాతో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

- మిగతా2లో



## హైదరాబాద్‌లో ఎబోలా కలకలం: గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు అనుమానితులు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

భాగ్యనగరంలో ఎబోలా వైరస్ కలకలం రేపుతోంది. ఎబోలా తరహా లక్షణాలతో ముగ్గురు వ్యక్తులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చేరడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామంతో అప్రమత్తమైన తెలంగాణ ఆరోగ్య శాఖాధికారులు, బాధితులను ప్రత్యేక ఐసోలేషన్ వార్డుకు తరలించి వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉంచారు. వివరాల్లోకి వెళితే.. - మిగతా2లో

## 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైడ్రా ఒక భారీ ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టింది. దశాబ్దాలుగా వివాదాల్లో నలుగుతూ, కబ్జాదారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే ప్రమాదంలో ఉన్న అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని రక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ - మిగతా2లో

## తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాల కొత్త దారులు చూపుతున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

తెలంగాణ యువతను ప్రపంచ ఉద్యోగ విపణికి సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాత ఐటీఐలకు సరికొత్త రూపు కల్పించి వాటిని అత్యాధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసిందని రాష్ట్ర - మిగతా2లో

## జల హక్కులు కాపాడటంలో ప్రభుత్వం విఫలం సీఎంకు హరీశ్ రావు బహిరంగ లేఖ

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం
- రైతు డిస్కం ప్రతిపాదనను ఉపసంహరించు కోవాలని డిమాండ్



2

## మా మద్దతు లేకుంటే తెలంగాణ వచ్చేదా? బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు

- రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా!
- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు
- బీజేపీ బేషరతుగా మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదు



2

## వట్టేం పంప్ హౌస్ మూడో లిఫ్ట్ ను సందర్శించిన సీఎం

-మొదటిపేజీ తరువాయి

2020- 2023 సంవత్సరం నాటికి రూ 3300 కోట్లు ప్రాజెక్టుకు ఖర్చు చేయగా, 2023వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు రూ. 800 కోట్లను ఖర్చుచేసి ప్రాజెక్ట్ పనులను కొనసాగించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న మిగతా సివిల్ పనులను రూ.90 కోట్లతో వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఇక్కడ మొత్తం 10 పంపులు ఉండగా 5 పంపులను ఫిట్ చేసి ట్రయల్ రన్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. వర్షాకాలంలో నీళ్లు రాగానే వెంకటాద్రి రిజర్వాయర్ కు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలిస్తామన్నారు. ఈ రిజర్వాయర్ సామర్థ్యం మొత్తం 16.74 టీఎంసీలు కాగా స్టాండర్డ్ ఆపరేషన్ సిస్టం ద్వారా విడతల వారీగా రిజర్వాయర్ ను నింపడం జరుగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా మొత్తం 12 లక్షల ముప్పై వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించే ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. అలాగే మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజలకు తాగునీటికి, పరిశ్రమలకు కూడా నీళ్లు అందుతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## హైటెక్స్‌లో థ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శనను ఘనంగా ప్రారంభించిన మంత్రులు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ వైభవ ప్రారంభోత్సవ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గజం గోవర్ధన్, గజం అంజయ్య విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రదర్శనలోని చేనేత స్టాళ్లను సందర్శించారు. భువనగిరి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని చేనేత కుటుంబాల అభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తామని ఎంపి చామల మాట్లాడారు. హైదరాబాద్ నగర ప్రజలు, చేనేత ప్రియులు జూన్ 5 నుండి జూన్ 7 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను సందర్శించి, వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చైర్మన్ వెంకరమణ, పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం, ప్రజాప్రతినిధులు చేనేత జౌళి శాఖ , ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఎబోలా కలకలం: గాంధీ ఆసుపత్రిలో ముగ్గురు అనుమానితులు

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం ఉదయం ఎబోలా ప్రాథమిక లక్షణాలతో ఇద్దరు వ్యక్తులు జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిని ఆశ్రయించారు.పరిస్థితిని గమనించిన వైద్యులు వారిని తక్షణమే గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. దీంతో గాంధీ లో చేరిన ఎబోలా అనుమానితుల సంఖ్య మూడుకు చేరుకుంది. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముగ్గురు ఒకే అంతర్జాతీయ విమానంలో హైదరాబాద్‌కు చేరుకున్నట్లు వెల్లడి కావడంతో, సదరు విమానంలో ప్రయాణించిన ఇతర ప్రయాణికుల వివరాలను సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. కాగా, అంతకుముందు గురువారం నాడు సూడాన్ నుంచి ఇథియోపియా మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న 30 ఏళ్ల వ్యక్తిని విమానాశ్రయ వైద్య బృందం గుర్తించింది. థర్మల్ స్క్రీనింగ్‌లో అతనికి 100 డిగ్రీల జ్వరం ఉన్నట్లు తేలింది. ఇటీవల ఎబోలా ప్రభావిత దేశాలైన ఉగాండా, దక్షిణ సూడాన్‌లలో అతడు పర్యటించినట్లు సమాచారం అందడంతో, అధికారులు ముందుజాగ్రత్తగా అతడిని గాంధీ ఆసుపత్రిలోని ఐసోలేషన్ వార్డుకు తరలించారు.

## తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాల కొత్త దారులు చూపుతున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు

-మొదటిపేజీ తరువాయి

కార్మిక,ఉపాధి,గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు. ఈ కేంద్రాలు కేవలం శిక్షణా సంస్థలు మాత్రమే కాకుండా, రాష్ట్ర యువతకు ఉపాధి,నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ అవకాశాల వేదికలుగా మారుతున్నాయని ఆయన అన్నారు. మల్లేపల్లిలోని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను మీడియా ప్రతినిధులతో కలిసి సందర్శించిన అనంతరం మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులు,ట్రైనర్లు అక్కడ అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలు, నేర్చుకుంటున్న సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి రంగాన్ని బలోపేతం చేసేందుకు సుమారు 40,000 కోట్ల రూపాయల పెట్టుబడులను సమీకరించిందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ఇప్పటికే సత్ఫలితాలు ఇస్తోందని, యువతకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు యువతకు ఒక సువర్ణావకాశమని పేర్కొన్న మంత్రి, విద్యార్థులు ఈ అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమ శిక్షణ, అంకితభావం, నిరంతర సాధన తోనే జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా యువతను సిద్ధం చేస్తున్నాయి"అని మంత్రి పేర్కొన్నారు. ఐటీఐల భౌతిక వసతుల అభివృద్ధితో పాటు ట్రైనర్లకు కూడా వివిధ స్థాయిల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, తద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను తయారు చేయడంలో ఈ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌గా నిలబెడతాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత్‌కు రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ఆఫర్

-మొదటిపేజీ తరువాయి

చైనా తయారు చేసిన ఐదో తరం యుద్ధ విమానం జే-35ఏఈని పాక్ కొనుగోలు చేయనుందన్న వార్తలు ఇప్పటికే రక్షణ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యం పుతిన్ ఆఫర్‌కు అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది. ప్రస్తుతం భారత్ వద్ద 5వ తరం యుద్ధ విమానాలు లేవు. అయితే, మధ్యశ్రేణి 5వ తరం యుద్ధ విమానం అభివృద్ధికి భారత్ ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. 2035 నాటికి ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈలోపు తక్షణ అవసరాల కోసం మరో ఫైటర్ జెట్ కోసం భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు పుతిన్ ప్రతిపాదనకు ప్రాధాన్యం ఏర్పడింది. 'భారత్‌కు ఈ ఫైటర్ జెట్‌ను సరఫరా చేసేందుకు మేము సిద్ధంగానే ఉన్నాము. ఈ విషయంలో ఎలాంటి పరిమితులు, సమస్యలు లేవు. గగతనల రక్షణ వ్యవస్థలకూ ఇది వర్తిస్తుంది. వాస్తవానికి గతంలోనే ఈ విమానాన్ని సంయుక్తంగా అభివృద్ధి చేద్దామని మేము ప్రతిపాదించాము. కానీ ఈ ప్రాజెక్టులో మేము తరువాత చేరుతామని భారత్ చెప్పింది. మేము ఇప్పుడు దీన్ని సొంతంగానే నిర్మించుకున్నాము. అయితే, భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగానే ఉన్నాము' అని పుతిన్ చెప్పారు. రక్షణ రంగంలో భారత్‌కు సహకరించే విషయంలో తాము ఎలాంటి పరిమితులు పెట్టుకోమని స్పష్టం చేశారు. పాశ్చాత్య దేశాల నుంచి భారత్ అత్యాధునిక విమానాలు దిగుమతి చేసుకున్నప్పటికీ సాంకేతికత, కీలక సాఫ్ట్‌వేర్ బదిలీకి సంబంధించి చిక్కులు ఎదురవుతున్నాయి. ఇక ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ ఎస్‌యూ-57 విమానాల కొనుగోలుకు సిద్ధమైందని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. శత్రుదేశ రాడాలర్లకు చిక్కకుండా ఉండేందుకు స్టెల్త్ టెక్నాలజీ, అత్యాధునిక ఏవియానిక్స్, అసాధారణ మెనూవరబిలిటీ ఉన్న ఎస్‌యూ-57ని బహుళార్థసాధక ఫైటర్ జెట్‌గా రష్యా అభివృద్ధి చేసింది. భూతల దాడులు, సముద్రదాడులతో పాటు గగనతలంలోని లక్ష్యాలను ఛేదించేలా ఈ ఫైటర్‌జెట్‌ను డిజైన్ చేసింది. అయితే, తమ అవసరాలకు ఇది తగినది కాదని భారత వర్గాలు అప్పట్లో భావించాయి.

# మళ్లీ యుద్ధం ప్రకటించడానికి అదే మంచి కారణమవుతుంది: ట్రంప్

-మొదటిపేజీ తరువాయి

గురువారం వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని అమెరికా ఇప్పటికే పూర్తిగా దెబ్బతీసిందని పేర్కొన్నారు. 'ఒకవేళ వాళ్లు మా సైనికులను చంపితే, యుద్ధాన్ని తిరిగి ప్రారంభించడానికి అది సరైన కారణం అవుతుంది. ప్రస్తుతం ఇరాన్ వద్ద నౌకాదళం కానీ, వాయుసేన కానీ లేవు. వారి నాయకత్వాన్ని మేము పూర్తిగా తుడిచిపెట్టేశాం. ఇరాన్ వద్ద ఉన్న 159 నౌకలు ప్రస్తుతం సముద్ర గర్భంలో ఉన్నాయి, వాటికి సంబంధించిన ఫొటోలు కూడా మా వద్ద ఉన్నాయి. అయినా సరే, ఇరాన్ యుద్ధంలో బాగా రాణిస్తోందంటూ ఫేక్ న్యూస్ మీడియా కథనాలు రాయడం నమ్మశక్యం కావడం లేదు' అని ట్రంప్ మండిపడ్డారు. మరోవైపు, ఇరాన్‌పై డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా సైనిక చర్యలు తీసుకోకుండా నిలువరించేందుకు అమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) బుధవారం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించింది. ట్రంప్ యుద్ధ అధికారాలను పరిమితం చేసేలా డెమొక్రాట్లు ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి అనుకూలంగా 215 ఓట్లు, వ్యతిరేకంగా 208 ఓట్లు వచ్చాయి. విశేషం ఏంటంటే, ట్రంప్‌నకు చెందిన రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు సభ్యులు కూడా డెమొక్రాట్లతో చేతులు కలిపి ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. గత ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడిగా సైనిక దాడులు ప్రారంభించిన తర్వాత.. ట్రంప్ దూకుడుకు అడ్డుకట్ట వేసేలా కాంగ్రెస్ తీసుకున్న మొదటి విజయవంతమైన చర్యగా ఇది నిలిచింది. ప్రస్తుతం ఈ తీర్మానం సెనేట్ ఆమోదం కోసం పంపించారు. తన అధికారాలను పరిమితం చేస్తూ ప్రతినిధుల సభ తీసుకున్న నిర్ణయంపై డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# 198 ఎకరాల భూమి... విలువ రూ.30 వేల కోట్లు... కాపాడిన హైడ్రా

-మొదటిపేజీ తరువాయి

ఖాజాగూడ సరిహద్దుల్లో ఉన్న 198 ఎకరాల ప్రభుత్వ భూమిని శుక్రవారం హైడ్రా తన ఆధీనంలోకి తీసుకుంది. సుమారు రూ.30,000 కోట్ల విలువ చేసే ఈ భూమిలో 250 కోట్ల సంవత్సరాల నాటి అరుదైన చారిత్రక రాతి గుట్టలు కూడా ఉండటం విశేషం. ఈ ఆపరేషన్‌తో అమూల్యమైన ప్రకృతి, చారిత్రక సంపదకు హైడ్రా రక్షణ కవచం ఏర్పాటు చేసింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌ఎండీఏకు కేటాయించిన ఈ భూమిలో అద్భుతమైన రాతి శిలలు, గుహలు, పచ్చని చెట్లు ఉన్నాయి. ఈ చారిత్రక సంపదను కాపాడాలంటూ 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు దశాబ్దాలుగా న్యాయపోరాటం చేస్తున్నారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, 2019లోనే ఈ రాతి గుట్టలతో పాటు ప్రభుత్వ భూమిని సంరక్షించాలని మున్సిపల్, రెవెన్యూ శాఖలను ఆదేశించింది. అయితే, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ వేయడంలో జాప్యం జరగడంతో భూమి కబ్జాకు గురయ్యే ప్రమాదం ఏర్పడింది. దీంతో 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యటించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, భూమిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించుకున్నారు. అనంతరం శుక్రవారం పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం.. సర్వే నంబర్ 452/1లో 174 ఎకరాలు, 454/1లో 119.05 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఓవర్‌ల్యాప్ సమస్యల కారణంగా 63.05 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు చెందినదిగా గుర్తించి, మిగిలిన భూమిలో దేవాలయాలకు 5 ఎకరాలు, దర్గాకు 5 ఎకరాలు కేటాయించగా, నికరంగా 200 ఎకరాల హెచ్‌ఎండీఏ భూమిని హైడ్రా కాపాడింది. ఈ ఆపరేషన్‌పై 'సొసైటీ టు సేవ్ రాక్స్' ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. సహజ సిద్ధమైన వ్యూ పాయింట్లు, చారిత్రక గుట్టలను కాపాడి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసినందుకు హైడ్రాను అభినందించారు. స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సైతం ప్రభుత్వ చొరవను కొనియాడారు. ఇదే సమయంలో, ఈ గుట్టలను ఆనుకుని ఉన్న భగీరథమ్మ చెరువును కూడా హైడ్రా పునరుద్ధరిస్తోంది.

## జల హక్కులు కాపాడటంలో ప్రభుత్వం విఫలం సీఎంకు హరీశ్ రావు బహిరంగ లేఖ

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెలంగాణ జల హక్కులకు తీవ్ర ప్రమాదం వాటిల్లిందని బీఆర్ఎస్ ముఖ్యనేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను రాశారు.

**ఎత్తిపోతలనిర్వహణ లో బీఆర్ఎస్ హెచ్చరికలను పట్టించుకోలేదని ఆగ్రహం**

ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో గతంలో బీఆర్ఎస్ చేసిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే పంపులు దెబ్బతిన్నాయని కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టం గా కనిపిస్తోందని ఆరోపించారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందంటూ దుయ్యబట్టారు. కృష్ణా జలాల నీటి వినియోగంలో తెలంగాణ వాటా గతంలో ఎన్నడు లేని విధంగా కనిష్ట స్థాయికి పడిపోయిందని హరీశ్ రావు ఆరోపించారు. ఏపీ 74% వినియోగిస్తే తెలంగాణ 25% పరిమితం అయ్యిందని మండిపడ్డారు రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడేసిందని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలతో సాగునీటి రంగానికి ముప్పు వాటిల్లుతోందని ఆరోపించారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించు కోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భారీ మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేయడం వల్లే కాళేశ్వరం గాయత్రి పంపింగ్ స్టేషన్ తో పాటు దేవాదుల తదితర లిఫ్ట్ ఇరిగేషన్ పంపులు, మోటార్లు తెబ్బతిన్నాయని హరీశ్ రావు అన్నారు. ఇలా చేయవద్దని గతంలోనే చెప్పినప్పటికీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అసహనం వ్యక్తం చేశారు. కాళేశ్వరం, దేవాదుల, పాలమూరు ఇతర ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యం తెలంగాణకు రావాల్సిన కృష్ణా, గోదావరి జలాలను పూర్తిగా వినియోగించు కోవడమేనని హరీశ్ రావు గుర్తుచేశారు. అయితే విద్యుత్ లభ్యత ఆధారంగా పంపింగ్‌ను పరిమితం చేయడం రాష్ట్ర జలహక్కులకు విరుద్ధమని మండిపడ్డారు. నీటి వినియోగం తగ్గితే వ్యవసాయం, తాగునీరు, భూగర్భ జలాలు, చేపల పెంపకం, పరిశ్రమలు, విద్యుత్ ఉత్పత్తి, గ్రామీణ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కృష్ణా జలాల్లో ఏపీ 66 శాతం, తెలంగాణ 34 వాటాలు కలిగి ఉన్నాయని హరీశ్ రావు అన్నారు. అయితే 2024-25లో ఆంధ్రప్రదేశ్ 72.73% నీటిని వినియోగించగా. తెలంగాణ కేవలం 27.27% మాత్రమే వినియోగించిందని ఆరోపించారు. నీటి లభ్యత అధికంగా ఉన్నప్పటికీ తెలంగాణ తన వాటా నీటిని కూడా పూర్తిగా వినియోగించుకోలేకపోయిందని మండిపడ్డారు. మరోవైపు బీఆర్ఎస్ తరపున బహిరంగ లేఖలో కొన్ని డిమాండ్లను హరీశ్ రావు ఉంచారు.

## మా మద్దతు లేకుంటే తెలంగాణ వచ్చేదా? బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర సాధ బీజేపీ కీలక పాత్ర పోషించిందని, బీజేపీ బేషరతుగా మద్దతు ఇవ్వకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చంద్రరావు అన్నారు.

**సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు**

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ అంశాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నాయని విమర్శించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బీజేపీ పూర్తి మద్దతు ఇచ్చిందని, పెప్పర్ స్ప్రే ఘటనలు జరిగినా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆగలేదని గుర్తుచేశారు. రాష్ట్రం కోసం 1,200 మందికిపైగా అమరులయ్యారని, కానీ ఇప్పటికీ ఉద్యమకారులకు సరైన గుర్తింపు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాల విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని, జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందని ప్రశ్నించారు.

**రిటైర్డ్ ఉద్యోగులబకాయిలు చెల్లించకపోడం వల్ల తీవ్ర ఇబ్బందులు**

విశ్వవిద్యాలయాలు పార్ట్‌టైమ్ సిబ్బందితో నడుస్తున్నాయని, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నీటి పంపకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపించిన రామచంద్రరావు, కృష్ణా జలాల అంశంలో రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు. కేంద్రం తెలంగాణకు భారీగా నిధులు కేటాయించినప్పటికీ, ప్రజలకు కేంద్ర పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ వేగంగా బలపడుతోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. నీటి పంపకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపించిన రామచంద్రరావు, కృష్ణా జలాల అంశంలో రాష్ట్రానికి నష్టం జరిగిందన్నారు. కేంద్రం తెలంగాణకు భారీగా నిధులు కేటాయించినప్పటికీ, ప్రజలకు కేంద్ర పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయి లో అందడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ వేగంగా బలపడుతోందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి అనుకూల ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు.

**రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా!**

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ సభలకు అనుమతులు నిరాకరించడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని ఆరోపించిన ఆయన, తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టె ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.

# వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**-కళాశాల ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 05 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయారావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశాలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులతో పాటు తెలుగు, ఇంగ్లీష్ మీడియం కోర్సుల్లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. అడ్మిషన్ల ప్రచార కార్యక్రమంలో భాగంగా కళాశాల అధ్యాపకులు మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కళాశాలలో



అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జూన్ 1వ తేదీ నుంచే తరగతులు ప్రారంభమైనందున ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా తరగతులకు హాజరై విద్యాభ్యాసంపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల హాజరు, విద్యా పురోగతిపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని అడ్మిషన్ల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

# వాడగూడెం మలుపు వద్ద ప్రమాదం

**-బైక్ అదుపుతప్పి అబ్బాయిగూడెం యువకుడి మృతి**

మంగపేట, జూన్ 05:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. మోటార్ సైకిల్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లిన ఘటనలో తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు

**-పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...**

అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరేం అరుణ్ (23) కత్తిగూడెం ఇసుక ర్యాంపులో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఎప్పటిలాగే గురువారం రాత్రి 9:30 గంటల సమయంలో పని ముగించుకుని తన బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో వాడగూడెం గ్రామ సమీపంలోని ప్రమాదకరమైన మూలమలుపు వద్దకు రాగానే వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. బైక్ అదుపుతప్పి వేగంగా పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైక్ హ్యాండిల్ అరుణ్ తలకు బలంగా గుద్దుకోవడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాదం జరిగిన సమయం రాత్రి కావడం, ఆ సమయంలో ఆ మార్గంలో ప్రయాణించే వారు ఎవరూ లేకపోవడంతో. శుక్రవారం ఉదయం ఆ ప్రాంతానికి వచ్చిన స్థానికులు పొలాల్లో మృతదేహాన్ని గమనించి పోలీసులకు






సమాచారం అందిం చారు. సమాచారం అందుకున్న మంగపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి కోరేం నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

**-హెల్మెట్ లేకపోవడమే ప్రాణం తీసింది:**

మంగపేట ఎస్ఐ టి.వి.ఆర్ సూరి ఈ ప్రమాదంపై మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ టి.వి.ఆర్ సూరి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో యువకుడు హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలకు బలమైన గాయమై ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన పోలీస్ శాఖ తరపున పలు సూచనలు చేశారుద్విచక్ర వాహనదారులు ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.రాత్రి వేళల్లో, ముఖ్యంగా మలుపుల వద్ద అధిక వేగంతో వాహనాలు నడపరాదు ప్రాణం అన్నింటికన్నా విలువైంది కాబట్టి, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ సూరి విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ






**-హాజరైన రాష్ట్ర ఆబ్జాల్ ధరణి రాణి..**
**-మండల ఇంచార్జ్, కూర సురేష్ పటేల్..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్05

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర అబ్జ అబ్జర్వ్ డ్ ధరణి రాణి. జిల్లా ఇన్చార్జిలు వరద సతీష్. సుధాకర్ సుమలత శర్మ. మజీద్. సంపత్ పాల్గొని మండలంలో మహనీయుల అంబేద్కర్ గాంధీ. విగ్రహాలకు తెలంగాణ తల్లి పూలమాలలు వేసి అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మండల ఇన్చార్జి కూర సురేష్ పటేల్ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ( టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ వైభవంగా కొనసాగుతోంది. మే 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించుకుంటూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందని అన్నారు. పలు రాజకీయ, సామాజిక అంశాలపై ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ప్రకటించాలని కోరారు. అలా జరగకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అమరుల స్థూపం ఆవిష్కరణపై హెచ్చరిక తెలంగాణ అమరుల స్థూపం 20 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ అధికారికంగా ఆవిష్కరించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు మజీద్. వరద సతీష్. సంపత్. భూస వేణు. సుధాకర్ సుమలత శర్మ . మండల నాయకురాలు శివమాల. ఎర్ర నరసయ్య. పాపారావు. పల్లె బాలయ్య. వివిధ మండలాల టిఆర్ఎస్ నాయకులు నాయకురాలు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తిరుమల శ్రీవారి సన్నిధిలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 05

కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ సుప్రభాత సేవలో పాల్గొని శ్రీవారిని దర్శించుకున్నారు.తెల్లవారు జామున నిర్వహించిన సుప్రభాత సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ఆమె,అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, జగిత్యాల జిల్లా అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు



ఉపాధి అవకాశాలు కలగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ వేద పండితులు ఆమెకు వేద ఆశీర్వచనాలు అందించగా, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, తిరుమల శ్రీవారి దర్శనం కలగడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని, ప్రతి భక్తుడికి స్వామివారి అనుగ్రహం లభించాలని ఆకాంక్షించారు. శ్రీవారి కృపతో ప్రజలందరూ ఆయురా రోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్న అని అన్నారు.

# దమ్మపేట కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి భవాని



తెలంగాణ పత్రిక దమ్మపేట జూన్ 5

దమ్మపేట: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ దమ్మపేట కోర్టు ఆవరణలో జడ్జి భవాని మేడం మొక్కలు నాటారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి భవాని మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మొక్కల సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కోర్టు ఆవరణలో పలు రకాల నీడనిచ్చే, ఫలవృక్ష మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ముధోల్ లో డీఏపీ ఎరువుల కొరత

**-ఇబ్బందుల్లో రైతులు**
**-డీఏపీని సరఫరా చేయాలని రైతుల ఆవేదన**

ముధోల్:05జూన్(తెలంగాణ పత్రిక)




రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నప్పటికీ ముధోల్ మండలంలో ఎరువుల కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఖరీఫ్ సీజన్ లో పంటలను వేసేందుకు రైతన్న సన్నద్ధమయ్యారు.ఎరువులు కొరత ఏర్పడటంతో వ్యవసాయం సాగు చేసే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో పీఏసీఎస్ కార్యాలయంలో డీఏపి లేకపోవడంతో ప్రైవేట్ డీలర్ల వద్ద ఎరువులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం డీఏపీ రూ.1300 ఉండగా ప్రైవేటు దళారులు రూ. 1700 నుండి 1800 విక్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగుకు డిఏపి ఎరువును ఉపయోగించాలని రైతులు ఏమి చేయాలో తోచక దళారుల వద్ద అధిక ధరలకు తీసుకునే దుస్థితి ఏర్పడింది. తప్పని పరిస్థితుల్లో ఎరువుల కోసం రైతులు పక్క మండలాలు, మహారాష్ట్ర లకు ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేసి తీసుకొచ్చి ఉపయోగిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి డిఏపి ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని

**-భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దామని**
**-సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ**



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్05 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోని మన్నె వారి జలాల్పూర్ గ్రామంలో శుక్రవారం పర్యావరణ దినోత్సవ పురస్కరించుకొని 99 రోజుల ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ గ్రామంలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఈనెల 10వ తేదీ వరకు గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పచ్చదనం పెంపొందితే భవిష్యత్ తరాలకు మంచి వాతావరణం అందుతుందని అన్నారు. 99 రోజుల ప్రణాళిక ద్వారా మండలంలోని అన్ని గ్రామాలను హరిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 5

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-రగుడు ఐడీఓసీ జంక్షన్ లో ఏర్పాటు చేసిన జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాల పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక





జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో జంక్షన్ సుందరీకరణ, జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాలు, గ్రీనరీ, మొక్కల ఏర్పాటు పనులు కొనసాగు తుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు చెందిన విగ్రహాలు ఏర్పాటు చేయగా. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులను అభినందించారు. జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్వరితగతిన అన్ని సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, డీఈ వాణి, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యత

-శ్రీ.పి.లక్ష్మణాచారి, సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికర సంస్థ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక



పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తి యొక్క సామాజిక బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి శ్రీ. పి. లక్ష్మణాచారి అన్నారు. జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రకృతి వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం న్యాయమూర్తి న్యాయవాదులతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బార్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటయ్య, సీనియర్ న్యాయవాది రవీందర్ రావు, ప్రభుత్వ న్యాయవాది కళ్యాణ్ చక్రవర్తి, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు తదితర న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత








-అందరూ విరివిరిగా మొక్కలను నాటాలి

-సింగరేణి హెడ్డాఫీస్ పర్యావరణ ప్రతిజ్ఞలో

-సింగరేణి సంస్థ డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ (పిడపి) కే.వెంకటేశ్వర్లు

-డైరక్టర్ (ఈడఎం) ఎం.తిరుమల రావు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 5

జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంధర్భముగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహించే పర్యావరణ దినోత్సవ వేడుకలలో భాగముగా ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు ఎన్విరాన్మెంట్ ఢ ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యం లో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు. జిఎం (ఎన్విరాన్మెంట్ ఢ ఫారెస్ట్ ) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ , విశిష్ట అతిధులుగా డైరెక్టర్ (పిడపి) ఢ పా కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈడఎం) ఎం.తిరుమల రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహార్, అడ్వైసరీ(ఫారెస్ట్) ఎం.సి. ఎం.సి.పార్జిన్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ సిఎంఓఏఐ సెక్రేటరీ కేశవ రావు పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ మేనేజర్ పి.రవి కిరణ్ అందరిచే పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ఏటా జూన్ 5న జరుపుకుంటాము. ఈ కార్యక్రమం మన భూమిని రక్షించడానికి సంరక్షించవలసిన తక్షణ అవసరాన్ని గుర్తుచేస్తుంది. 1972లో ఐక్యరాజ్యసమితిచే ప్రకటించబడిన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించడం పర్యావరణ పరిరక్షణ చర్యలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతి సంవత్సరం, ఒక విభిన్న థీమ్ తో నిర్వహించబడుతుంది అన్నారు. ఈ సంవత్సరం థీమ్ "ప్రకృతి నుండి ప్రేరణతో.. వాతావరణం కోసం... మన భవిష్యత్తు కోసం" "ఇన్స్పైర్ బై నేచర్ ఫర్ క్లైమేట్ ఫర్ అవర్ నేచర్" దీనిని ఈ సంవత్సరం అజర్ బైజాన్ దేశం నిర్వహిస్తున్నది అని తెలిపారు. సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విస్తృత స్థాయిలో హరితీకరణ, గని ప్రాంతాల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం కాలుష్య నియంత్రణ చర్యల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తోంది అని నేడు మనం ఎదుర్కొంటున్న పర్యావరణ సవాళ్లు విస్తారమైనవి బహుముఖమైనవి, సింగరేణిలో మైనింగ్ కార్యకలాపాల వల్ల గాలి, నీరు భూ వనరుల పై ప్రభావాలను పర్యవేక్షించి ఆధునాతన సాంకేతికతల ద్వారా వివిధ కాలుష్య నియంత్రణ చర్యలను అమలుపరచడం జరుగుతోంది అని, గనుల మూసివేత సమయం లో గని ప్రరిసర ప్రాంతాలలో మరియు ఓబి డంపులపై మొక్కలను నాటుతున్నాం అని, అందులో భాగంగా ఇప్పటి వరకు 16,790 హెక్టార్ల ప్రాంతంలో 6.68 కోట్ల మొక్కలు నాటడం అలాగే సమీప గ్రామస్తులకు 2.32 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయటం జరిగింది అని, నీటి సంరక్షణ ప్రయత్నాలలో భాగంగా నీటిపారుదల గృహ వినియోగం కోసం గని నుండి బయటకు తీసిన నీటిని శుద్ధి చేసి అందించడం జరుగుతోంది. పర్యావరణ బాధ్యతతో చుట్టుపక్కల గ్రామాలలో వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణాలు 25కి పైగా సాగు నీటి చెరువులలో పూడికతీత, చెక్ డ్యామ్ ల నిర్మాణం, ఆర్బన్ పార్క్యుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోంది. దీంతో పాటుగా భూగర్భ జలాలను మెరుగుపరచడానికి గనుల ఆవరణలో సుమారుగా 62 నీటి ట్యాంకులు తవ్వడం జరిగింది అని తెలిపారు. డైరెక్టర్ (పిడపి) ఢ పా కే.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవ ఉనికిని కాపాడటానికి ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను పెంచి పర్యావరణం కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గాలి, నీరు భూమి కాలుష్యం కాకుండా కాపాడాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందం గా నిరంతరం మొక్కలను నాటుతు, వాటిని సంరక్షించే భాధ్యతను కూడా చెప్పట్టాలని, దేశం లో ఏ సంస్థ చేయని విధముగా ప్రతీ ఏడాది సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న మొక్కల ల సంఖ్య ప్రకారం మొక్కలను నాటుతూ మన సింగరేణి సంస్థ ముందు వరుసలో ఉన్నదని తెలిపారు. సింగరేణి సంస్థ దేశ ఇంధన అవసరాలను తీర్చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విస్తృత స్థాయిలో హరితీకరణ, గని ప్రాంతాల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, పునరుత్పాదక ఇంధన వినియోగం కాలుష్య నియంత్రణ చర్యల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తోంది. డైరక్టర్(ఈడఎం) ఎం.తిరుమల రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగముగా మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని , వర్షపు నీటిని వృధా కాకుండా ఇంకుడుగుంతలను నిర్మించుకోవాలని తద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని, వాయు కాలుష్యాన్ని తగ్గించటానికి ఈవి వాహనాల వినియోగాన్ని పెంచాలని, సింగరేణి సంస్థ కాలుష్యాన్ని తగ్గించే పనిలో భాగముగా సోలార్ విధ్యుత్ ను ఉత్పత్తి చేస్తుంది అని, ఇప్పటివరకు 245.50 ఎం డబ్ల్యూ సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయటం జరిగింది. 2036 వ సంవత్సరంలో మరో 233 ఎం డబ్ల్యూ సౌర విద్యుదుత్పత్తికి ప్రణాళికలు రూపొందించడం జరిగింది అని తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ లో 2024-25 ఆర్థిక సంవత్సరం లో నీటి, శబ్ధ, వాయు కాలుష్యం, మొక్కలను నాటడం వంటి వాటిలో మినిస్ట్రి ఆఫ్ కోల్ వారు నిర్వహించిన స్టార్ రేటింగ్ లో భాగం గా 5 స్టార్ రేటింగ్ కలిగి ఉండి పర్యావరణ విభాగం లో అత్యుత్తమ మార్కులు సాధించిన ఖైరగుడ ఓపన్ కాస్ట్ రవీంద్రఖని న్యూ టెక్ అండర్ గ్రౌండ్ గనులకి ఉత్తమ ఏకొ-ఫ్రెండ్లీగని అవార్డును అందించారు. పర్యావరణ పరిరక్షణ కొరకు సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ ల వాడకాన్ని నివారించటానికి జ్యూట్ బ్యాగులను అందించారు. కేంద్ర ప్రభుత్వం వారివృక్షారోపణ్ అభియాన్ 2025 "ఏక్ పేడ్ మా కే నామ్" తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాలలో భాగంగా ఎన్విరాన్మెంట్ ఢ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు కొత్తగూడెం బంగ్లాస్ లో ఏర్పాటు చేసిన మొక్కలను నాటే కార్యక్రమం లో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పిడపి), కే.వెంకటేశ్వర్లు డైరక్టర్(ఈడఎం) ఎం.తిరుమల రావు ఇతర జిఎం లు కలిసి 300 పండ్ల మొక్కలను నాటారు. జిఎం (ఎన్విరాన్మెంట్ ఢ ఫారెస్ట్) బి.సైదులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ముఖ్య అతిధి గా డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ విశిష్ట అతిధులుగా డైరెక్టర్ (పిడపి), కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఈడఎం) ఎం.తిరుమల రావు , జిఎం(సిపిపి) ఏ.మనోహార్, అడ్వైసరీ(ఫారెస్ట్) ఎం.సి. ఎం.సి.పార్జిన్ , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, యూనియన్ నాయకులు, ఎన్విరాన్మెంట్ ఢ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఉద్యోగులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 5





అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి. కే. సి. ఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఏరియా జిఎం షాలెం రాజు జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు

మంగపేట,జూన్05(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యవర్గంలో ములుగు జిల్లాకు ప్రాధాన్యత కల్పిస్తూ సిద్ధంశెట్టి వైకుంఠంను ప్రత్యేక ఆహ్వానితులుగా, సిద్ధంశెట్టి శ్రీనివాసరావును రాష్ట్ర అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా, సిద్ధంశెట్టి లక్ష్మణరావును రాజకీయ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నిన్న ఖైరతాబాద్ చింతలబస్తి రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాలు ఇవ్వడంపై మంగపేట మండల ఆర్యవైశ్య మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సిద్ధంశెట్టి కనకా రావు, ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవి, మండల కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ, ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మూడు కీలక పదవులు లభించడం గర్వకారణమని, ఈ నియామకాల ద్వారా జిల్లాలో ఆర్యవైశ్య సమాజానికి మరింత గుర్తింపు లభించడంతో పాటు సంఘం అభివృద్ధికి బలమైన నాయకత్వం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ములుగు జిల్లాకు ఈ అవకాశాలు కల్పించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావాది లక్ష్మీనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నూతన నాయకులు ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# మహిళా, బాలల సంక్షేమానికి సమిష్టి కృషి అవసరం





-భరోసా సేవల్లో శాఖల మధ్య సమన్వయం పెంచాలి
-బాధితులకు సత్వరం న్యాయ సేవలు అందించడమే లక్ష్యం
-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్05 (తెలంగాణ పత్రిక): మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు రక్షణ, వైద్య సహాయం, కౌన్సెలింగ్, పునరావాస సేవలు సమర్థవంతంగా అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం భరోసా కార్యక్రమానికి సంబంధించిన కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు జరగడంతో పాటు బాధితులకు అవసరమైన అన్ని సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవల కల్పనలో పోలీసు శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులకు సేవలు అందించే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కేంద్రాల పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సహకరించాలని కోరారు. కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తించడంతో పాటు రిఫరల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. బాధితులు అవసరమైన సేవల కోసం వివిధ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట అన్ని సౌకర్యాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డియస్పి ప్రసన్న కుమార్, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, సీడబ్ల్యూసీ, జేజేబీ సభ్యులు, డీఎల్ఎస్ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా--శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ఈఆర్పీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు, షీటీం సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతాంగంలో తీవ్ర అసంతృప్తి ఉంది

సారంగాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 5
ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు రైతాంగంలో ప్రభుత్వం పైన తీవ్ర అసంతృప్తి ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంత తీవ్ర అసంతృప్తి రైతాంగంలో ఏ ప్రభుత్వం పైన కనబడలేదు. ప్రభుత్వం నుండి ఆశించిన ప్రోత్సాహం రైతు భరోసా కేసిఆర్ ప్రభుత్వం కంటే మిన్నగా ఆశ కల్పించడం జరిగిందో విఫలం కావడం, అమలుకు నోచుకోకపోవడం, ధాన్యం సేకరణలో చివరకు ఏమైంది అంటే కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తరలిపోతే సరిపోద్ది అనే పరిస్థితి వచ్చింది.ఏ రైతును పలకరించిన కనీసం ఐదు కిలోల నుండి పది కిలోలు నష్టపోయాం అంటున్నారు. నాది అదే పరిస్థితి దానికి నేను కూడా ఉదాహరణ. ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్ గా పరిగణించడం జరుగుతుంది అది ప్రభుత్వ యంత్రాంగం మిల్లర్ల కుమ్మక్కు అవ్వడం వల్ల జరిగింది. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం తెలంగాణ సమాజమంతా ప్రభుత్వం కొత్త పథకాలు, ఎన్నికల ప్రణాళికకు అనుగుణంగా జూన్ 2 నుండి అమలు చేస్తారు అని ఎంతో ఆశించారు. ప్రధానంగా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, అందరూ వారి అర్హతకు అనుగుణంగా



పెన్షన్ మంజూరి కార్యక్రమం ప్రారంభిస్తారని భావించారు.కాని ప్రభుత్వం ఏర్పడి 30 మాసాలు గడుస్తున్న కొత్త పెన్షన్ ఎవరికి రాలేదు.చేయూతనిచ్చే ఆసరా పెన్షన్ రెండువేల నుండి 4000 చేస్తామని అన్నారు. ప్రధానంగా పెట్రోల్ డీజిల్ పెరుగుదలకు కారణం కేంద్ర ప్రభుత్వం.కాని ఆయిల్ కంపెనీలపై నేపం నెడుతుంది,ఆయిల్ కంపెనీలు వారిపై పడే భారం అనుగుణంగా ప్రైస్ ఎస్కలేట్ చేయడం ఒక భాగం.అయితే పెరిగిన ప్రైస్ ఎస్కేలేషన్ మీద కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ వేస్తుంది,రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ వేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ భారం వేయడంతొ బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరు తోడు దొంగలు అయ్యారు. ఆయిల్ కంపెనీలను అడ్డుపెట్టుకొని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారి ఖజానా నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రతినెల 1,000 రూపాయలు ఇస్తా అని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు . పెట్రోల్, డీజిల్ ధర పెరుగుదల భారం ప్రత్యక్షంగా ఆటో కార్మికులపై, క్యాబ్ ప్రైవేట్ టాక్సీ ఓనర్స్ పైన భారం పడుతుంది. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆటో రిక్షా కార్మికులకు నెలకు 1000 రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పిస్తానని వాగ్దానం చేసింది. జూన్ 2 నుండి ఆటో రిక్షా కార్మికులకు పెన్షన్ 2000 రూపాయలు ఇస్తారని అనుకున్నాం.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని వ్యవసాయ కూలీలకు 1000 రూపాయలు అన్నారు, వారికి 2000 రూపాయలు ఇవ్వాలి. ఎవరికి పెన్షన్ కల్పించిన కనీసం రెండు వేల రూపాయలు కల్పించాలి. తెలంగాణ ఏర్పడిన నాడు 200 రూపాయల పెన్షన్ ఉండే కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత 2,000 రూపాయలు చేశారు. వృద్దులకు,వితంతువులకు, వికలాంగులకు,బీడీ కార్మికులకు నూతన పెన్షన్ సదుపాయం అందించాలని ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి,యువజన నాయకుడు తాటిపర్తి సికె రెడ్డి,బూసి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత... ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి

-ఈనాటి మొక్క రేపటి భవిష్యత్ తరాలకు కల్పవృక్షం...
-బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్....

వీణవంక ప్రతినిధి,జూన్ 5( తెలంగాణ పత్రిక).
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకే నామ్ (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యకర్త బూత్ అధ్యక్షులు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలం శాఖ అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, పర్యావరణ కన్వీనర్ గొడుగు వినోద్, మండల



ప్రధాన కార్యదర్శిలు కొమ్మి డి శ్రీనివాస్ రెడ్డి, ఉడుత కుమార్, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, కంకల సంతోష్ మండలం కార్యదర్శి ఎల్లాగౌడ్,ఎనగంటి శ్రీనివాస్, మడికొండ వెంకటేష్, యువ మోర్చా అధ్యక్షులు హరికృష్ణ,ఓబీసీ మోర్చా అధ్యక్షులు మల్లేష్, మాదుగురి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య పై దృష్టి సారించండి రేపటి కలలు సాకారం చేసుకోండి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 5
చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని గ్రామాల్లో ఉన్న ప్రజలందరికీ విజ్ఞప్తి గ్రామాల్లో ఉన్న యువత ఆలోచించాలి అర్థం చేసుకోవాలి విద్య పై దృష్టి సారించాలి రేపటి కలలను సాకారం చేసుకోవాలి మీ బంగారు భవిష్యత్తు మీ చేతిలోనే ఉంది కొంత వ్యసనాలకు అలవాటు పడి టెన్త్ క్లాస్ ఇంటర్మీడియట్ చదివి మానేస్తున్నారు దయచేసి పిల్లలు తల్లిదండ్రులు మీ పిల్లల్ని చదివించండి ఎన్ని కష్టాలు వచ్చినా ఇబ్బందులు ఉన్న పిల్లల భవిష్యత్తును మొగ్గలోనే తెంచకండి చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక యాజమాన్యం ముందుకు రావాలి యువతకు చేయూతనివ్వాలి డ్రాప్ అవుట్ పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన చాలా అవసరం ఈ విషయంలో మన మండల కేంద్రంలో ఉన్న మండల విద్యాధికారి మరియు స్థానిక ఎస్సై స్థానిక



ఎంపీడీవో స్థానిక ఎమ్మార్వో పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి మళ్లీ చదువుపై దృష్టి సారించే విధంగా చొరవ తీసుకోవాలని సీనియర్ నాయకులు మురళి మాదిగ పత్రికా సమావేశంలో తెలిపారు చాలామంది యువత ట్రాక్టర్ డ్రైవర్ గా ఆటో డ్రైవర్ గా అమాలి కూలీగా మారుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాం కావున ఆయా గ్రామాల్లో ఉన్న సర్పంచులు పాలకవర్గం ఒక్కసారి విద్యపై దృష్టి సారించి బాల కార్మికులను బడిలో ఉంచే విధంగా డ్రాప్ అవుట్ పిల్లల్ని మళ్లీ బడిలో చేర్పించే విధంగా మైనర్ బాలికలను బాలలను వారు చెడు దారి పడకుండా వారికి చేయూతనిచ్చి మంచి మార్గంలో నడిచే విధంగా చదివించే విధంగా అందరూ చేయి చేయి కలిపి నేర వ్యవస్థను తగ్గించాలని మైనర్ బాలికలకు బాల్యవివాహాలు రద్దు చేయాలి అంటే కనీసం అవగాహన చాలా అవసరం ఈ విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మురళి పత్రికా సమావేశంలో తెలిపారు

## ఎస్సై ని సన్మానించిన మండల బిజెపి నాయకులు

-మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీకాంత్ ను బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్సింలు నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ నాగరాజు గౌడ్ కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ చంద్రం యాదవ్ శ్రీనివాస్ చారి రాజు నరేష్ తిరుపతి నరేష్ రాజేష్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిద్దాం

-పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం
-జూట్ బ్యాగులు, పర్యావరణహిత వస్తువులను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని "ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధిద్దాం -- పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామారెడ్డికలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జూట్ బ్యాగులను పంపిణీ చేసి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత వస్తువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా సంబంధాల అధికారిణి తిరుమల , జిల్లా పంచాయతీ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శాఖల సిబ్బందికి పర్యావరణహిత జూట్ బ్యాగులను టిఫిన్ బాక్స్‌లు, వాటర్ బాటిళ్లను అందజేశారు. రోజువారీ జీవితంలో ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా పునర్వినియోగ వస్తువులను ఉపయోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వి. గిరి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

-సద్గురు సరళమాత, గోకులాశ్రమం వ్యవస్థాపక నిర్వాహకులు



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 05 (తెలంగాణ పత్రిక):
పర్యావరణ పరిరక్షణతో మానవ మనుగడ ముడిపడి ఉందని సిద్ధిపేట జిల్లా సిద్ధిపేట అర్బన్ మండలం వెల్కటూర్ లోని గోకులాశ్రమం వ్యవస్థాపక నిర్వాహకులు సద్గురు సరళమాత చెప్పారు. గోకులాశ్రమంలో శుక్రవారం సద్గురు సరళామాత సహకారంతో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు జరిగింది. ఈ సందర్భంగా సద్గురు సరళామాత మాట్లాడుతూ ఆధునికత పేరుతో చెట్లను విచక్షణారహితంగా నరికివేయడంతో పర్యావరణం ప్రమాదంలో పడిందని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ సిద్ధిపేట జిల్లా కో కన్వీనర్ గంగళ్ల రామచంద్రం, గోకులాశ్రమం సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యత్వ నమోదు చేపట్టిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




కామారెడ్డి, జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారంతన ఛాంబర్‌లో భారత రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ చేపడుతున్న మానవతా సేవా కార్యక్రమాలను అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితులు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య సేవలు , ఇతర సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు , ప్రజలు జీవితకాల సభ్యత్వం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. జీవితకాల సభ్యత్వం పొందదలచిన వారు తమ సభ్యత్వ దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు 2026 జూన్ 15వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. ఎక్కువ మంది సభ్యుల భాగస్వామ్యంతో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించవచ్చని తెలిపారు.

## సెన్సస్--2027, ఎస్ ఐ ఆర్, భూభారతి కార్యక్రమాలపై ఆర్‌డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సెన్సస్--2027, ప్రత్యేక సమగ్ర సవరణ , భూభారతి కార్యక్రమాల అమలుపై కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆర్‌డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్--2027 కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. సేకరించే సమాచారం ఖచ్చితంగా, నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 9వ తేదీ లోగా యుద్ధప్రాతికపాదినా పూర్తి చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం కింద భూ రికార్డుల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారం, రెవెన్యూ సేవల అందజేతలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు, ఆర్‌డీఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేయాలి

-సాబీర్ పాషా




చుంచుపల్లి, జూన్ 5:( తెలంగాణ పత్రిక)

నిత్యావసర సరుకులు, వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై రాజీలేని పోరాటం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా పిలుపునిచ్చారు. చుంచుపల్లి మండల విస్తృత కౌన్సిల్ సమావేశం శుక్రవారం బాబు క్యాంపు కార్యాలయంలోని 'రజబ్ అలీ భవన్'లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. జూన్ 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, జి. వీరాస్వామి, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, పోలమూరి శ్రీనివాస్, రాంచందర్, నాయకులు తోట రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## వెంకటాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో మొక్కల నాటకం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని పోతిరెడ్డిపల్లె ఫారెస్ట్ రిజర్వ్ బ్లాక్‌లో ఉన్న అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలు, విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతూ, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటేందుకు గ్రామ నర్సరీల ద్వారా మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అడవుల విస్తీర్ణం పెరిగితేనే సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని పేర్కొంటూ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించేందుకు కృషి చేయాలని, మండలంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకుల



ఏర్పాటుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. హరిదాస్‌నగర్ గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేపర్ ప్లేట్లు, గ్లాసుల వినియోగంపై అవగాహన స్టాల్‌ను సందర్శించిన కలెక్టర్, అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లోని యోగా షెడ్, వాకింగ్ ట్రాక్, గజెబో, హెర్బల్ గార్డెన్, బుద్ధ విగ్రహం, బ్రిడ్జ్ తదితర సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.రీల్స్ పోటీలతో అర్బన్ ఫారెస్ట్



పార్క్‌కు ప్రచారం అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లోని పచ్చదనం, మౌలిక సదుపాయాలు, అటవీ సంపదను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పార్క్ ప్రత్యేకతలను సృజనాత్మకంగా చిత్రీకరించి ప్రచారం చేసే ఉత్తమ రీల్స్‌కు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తామని తెలిపారు.కార్యక్రమంలో సబేరా బేగం, నాగేంద్రచారి, లక్ష్మీనారాయణ, అఫ్జల్ బేగం, నాగేశ్వర్ రావు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 5

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి



సమస్యలకు చెట్ల పెంపకం ఒక ప్రధాన పరిష్కార మార్గమని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం కూడా అంతే ముఖ్యమని ఎస్పీ తెలిపారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలు సమాజంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. పోలీసు శాఖ కూడా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ సందర్భాల్లో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పచ్చని పర్యావరణం, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్,డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఎస్. ఐలు, సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# చెట్టు మన జీవనాధారం -- ప్రకృతిమన భవిష్యత్తు

-ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జంగారాయిలో ప్రత్యేక గ్రామసభ

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 5,

చిన్న శంకరంపేట మండలంలోని జంగారాయి చందంపేట చందాపూర్ మరియు శంకరంపేట కేంద్రం లో శుక్రవారం గ్రామ ప్రజలతో కలిసి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా గౌరవ సర్పంచ్లు కంజర్ల చంద్రశేఖర్. నాయిని ప్రవీణ్ కుమార్. చిన్నగోని కృష్ణ మరియు మెదక్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆవులగోపాల్ రెడ్డి మాట్లాడుతూ "చెట్టు మన జీవనాధారం -- ప్రకృతి మన భవిష్యత్తు" అనే సందేశంతో ప్రతి ఇంటా



మొక్కలు నాటాలి, గ్రామాన్ని పచ్చదనంతో నింపాలి అని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు గ్రామ అభివృద్ధి కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలపై చర్చించారు. గ్రామంలో శుభ్రత, తాగునీటి సదుపాయం, కాలువల నిర్మాణం, రోడ్ల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పాఠశాలల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు . ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని కాపాడితేనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. గ్రామాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ రెండూ కలిసి ఉండాలని అని మన గ్రామం -- మన బాధ్యత. మన పర్యావరణం -- మన భవిష్యత్తు. అని పేర్కొన్నారు. మరియు గ్రామంలో ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు గౌరవ మీూా గారు శ్రీ మైనంపల్లి రోహిత్ గారి సహకారంతో ఇళ్ళు మంజూరు అయ్యేలా చూస్తామనీ హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి గ్రామసభ లో పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం విజయవంతం ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య



వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 05 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలంలోని నెల్లూరు గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు వి. వెంకటస్వామి, ఎస్. నరసింహారెడ్డి, రాజు, నవనీత గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులను కలిసి ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ పిల్లలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు మాట్లాడుతూ, తమ పిల్లలు ఇప్పటికే పాఠశాలలో చదువుతూ మంచి విద్యను అభ్యసిస్తున్నారని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చక్కగా బోధిస్తున్నారని అభినందించారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు తమ వంతు సహకారం



అందిస్తామని హామీ ఇచ్చారు. బడిబాట కార్యక్రమాన్ని నెల్లూరు, పెద్దాపూర్ గ్రామాల్లో విస్తృతంగా నిర్వహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

# గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలోని డబల్ బెడ్రూంల లబ్ధిదారులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

-సాంక్షన్ అయిన డబల్ బెడ్ రూముల లబ్ధిదారులు సొంత ఖర్చులతోనే భవనాలను నిర్మించుకున్నారు
-ఊది బస్తీలకు కనీసం10 పైసలు పెట్టని కాంట్రాక్టర్, 70 వేల రూపాయల ఖర్చులు చూపించి ఘరానా మోసం చేశాడు
-ఇలాంటి కాంట్రాక్టర్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి
-ఘరానా మోసం చేసిన కాంట్రాక్టర్లపై తక్షణమే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
-దాదాపు 50 ఇండ్లపై 52 లక్షల రూపాయల ఘరానా మోసం చేసిన కాంట్రాక్టర్

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 5.
(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజుల గట్టు గ్రామ పంచాయతీలో గత గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో, ఈ గ్రామ పరిస్థితిలకు అనుగుణంగా ఆనాటి మహబూబాబాద్ శాసనసభ్యుడు భానోత్ శంకర్ నాయక్ మంజూరి చేసిన, 50 డబల్ బెడ్ రూమ్ ల విషయంలో ఘరానా మోసం చేసిన ఘటన నేటికీ ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. పూర్తి వివరాలలోనికి వెళితే... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో గాజుల గట్టు గ్రామానికి 50 బెడ్ రూములు ఆనాటి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ స్థితిగతులకు పరిగంలోనికి తీసుకొని, వారి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా మంజూరు చేశారు. అట్టి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను వాటి లబ్దుదారులే స్వయంగా సొంత ఖర్చుల తోటి అట్టి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకున్నారు. అట్టి బెడ్రూం ల ఇండ్ల నిర్మాణానికి, కాంట్రాక్టర్లకు ఎలాంటి సంబంధం లేకపోయినా?, కనీసం డబల్ బెడ్ రూమ్ ల ఇండ్ల నిర్మాణంలో భాగంగా 10 పైసల ఊది బస్సుల ఖర్చు కూడా చేయని?, కాంట్రాక్టర్! 50 బెడ్ రూమ్ లకు మంజూ రైన మొదటి బిల్లుల 93 వేల రూపాయ లలో, 70 వేల రూపా యల ఖర్చును చూపి ంచి!, 23 వేల రూపా యలను డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు చెల్లించాడు. ఈ విధంగా ఒకటి కాదు! రెండు కాదు! ఏకంగా 50 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై, దాదాపు 52 లక్షల రూపాయలను ఖర్చుల కింద చూపించి ప్రభుత్వ అధికారుల అండదండలతో? లబ్ధిదారుల జేబులకు చిల్లులు పెట్టి ఘరానం మోసం చేసిన కాంట్రాక్టర్. ఒకవేళ ప్రభుత్వ ఉన్నత అధికారులు , కాంట్రాక్టర్ల కు ఎలాంటి అండదండలు అందించకుంటే? ఎలాంటి సంబంధం లేకుంటే? ఈ ప్రభుత్వ ఉన్నతాధికారులు కాంట్రాక్టర్లకు మొదటి బిల్లును ఏ ప్రాతిపదికన బిల్లులను చెల్లిస్తారు?. 50 డబుల్ బెడ్ రూమ్ ల బిల్లులు కాంటాక్టర్ల కు చెల్లించారంటే ప్రభుత్వ అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎంత సాన్నిహిత సంబంధాలు ఉన్నాయనేది స్పష్టంగా అర్థమవుతున్నది?. ఈ ప్రభుత్వ అధికారులు కమిషన్ల కోసం అత్యుత్సాహంతో ఈ బిల్లులను మంజూరు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతున్నదని ఆ గ్రామ ప్రజలు నిషితంగా చర్చించుకుంటున్నారు. అదేవిధంగా కాంట్రాక్టర్లకు చెల్లించిన మొదటి బిల్లు తప్పా? మిగిలిన మిగతా బిల్లులు ఏవి మంజూరు కాకపోవడం లోనే అధికారుల ఆంతర్యం ఏమిటో? స్పష్టంగా అర్థమవుతుంది. అదేవిధంగా ఈనాటి ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హయాం లో కనుక, డబల్ బెడ్ రూములు మంజూరు అయినట్లయితే! నేడు డబల్ బెడ్ రూమ్ లా లబ్ధిదారులు పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోకుండా, కొంతైనా అప్పుల ఊబిలో నుండి తేరుకునే వారమని, కొంత మెరుగైన పరిస్థితులలో ఉండేవారని, ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబల్ బెడ్ రూమ్ మంజూరు అయినా? నేటికీ బిల్లును రాక అప్పుల ఊబిలో ఊరుకుపోయిన లబ్ధిదారుడు, గాజుల గట్టు గ్రామ వాస్తవ్యుడు మహమ్మద్ మాలి పాషా ఆవేదన వ్యక్తం చేశాడు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన గాజుల గట్టు గ్రామంలో డబల్ బెడ్రూంల కాంట్రాక్టర్ తాలూకు బోడ వీరన్న పై ఇప్పటికైనా? జిల్లా కలెక్టర్, జిల్లా ఆర్డీవో, గూడూరు మండల ప్రజా పరిషత్ ఎంపీడీవో, ప్రభుత్వ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, కాంట్రాక్టర్ బోడ వీరన్న చేసిన ఘరానా మోసంపై సమగ్ర పర్యవేక్షణను నిర్వహించి, గాజుల గట్టు గ్రామంలో మోసపోయిన డబల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, డబల్ బెడ్ రూముల లబ్ధిదారులు మోసం చేసిన కాంట్రాక్టర్ పై చట్ట పరమైన కఠిన చర్యలను తీసుకోవాలని, ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ గారిని కోరుతూ... గత బిఆర్ఎస్. ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ మంజూరి అయ్యి, మోసపోయిన గాజుల గట్టు గ్రామ లబ్ధిదారుడు మహమ్మద్ మాలిపాషా తమ ఆవేదనను వ్యక్తం చేశాడు.



# పర్యావరణ స్పృహతో పుడమిని రక్షిద్దాం

-పర్యావరణ దినోత్సవ సందర్భంగా సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూన్ 5

ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్పృహతో భూమి తల్లి రక్షణకు పూనుకోవాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, మొక్కలు నాటుతూ పచ్చదనాన్ని పెంచుతూ పర్యావరణకు దోహదపడాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మొక్కలను నాటారు. సింగరేణి ఉద్యోగులను ఉద్దేశించి సందేశం ఇస్తూ విధి నిర్వహణలోను, తన వ్యక్తిగత జీవితంలో కూడా ప్రతీ ఒక్కరూ పర్యావరణ స్ఫూర్తిని పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరూ పర్యావరణ ప్రతిజ్ఞ స్వీకరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి ఆయన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డైరెక్టర్ (పర్సనల్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు ఈడీ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) మార్కెటింగ్ టి. శ్రీనివాస్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల్లో కూడా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు, పలుచోట్ల మొక్కలు నాటారు.

# ఘనంగా మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జన్మదిన సందర్భంగా రేవంత్ మిత్ర మండలి ప్రెసిడెంట్ గూడ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో గంబీరావుపేట వృధా ఆశ్రమం లో వృద్దులకు పండ్లు, బ్రేడ్లు, పాలు పంపిణీ చేశారు విజయ్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు చొప్పదండి మేడిపల్లి సత్యం ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని రాజకీయ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు అయన వెంట గంబీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లగారి పద్మ - నర్సా గౌడ్, కాంగ్రెస్ నాయకులు, అక్కపల్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్, రమేష్, ప్రవీణ్, వంశీ, లక్కం నాంపల్లి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్తఫానగర్ లో బడిబాడ కార్యక్రమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూన్ 5



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో శుక్రవారం రోజున బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాల చదివిన విద్యార్థినిల ఇంటికి వెళ్లి గంభీరావుపేట గర్ల్స్ హై స్కూల్ లో అడ్మిషన్లు తీసుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి తెలిపారు ఇందులో 8 మంది విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి ఉపాధ్యాయులు బుస లక్ష్మణ్ మంజుల రాజశేఖర్ బ్రహ్మచారి తదితరు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

నంగునూరు, జూన్ 5(తెలంగాణ పత్రిక):



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీజేపీ నాయకులు పిలుపు ఇచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్(అమ్మ పేరుతో ఒక మొక్క) పిలుపు మేరకు మండల కేంద్రమైన నంగునూరులో వారు శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి కాపాడడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు మొక్కలను నాటినట్లు బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు చౌడుచర్ల వెంకట్రామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, గంధం పరమేశ్వర రెడ్డి, కోల సతీశ్ గౌడ్ తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవాళి మనుగడ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.

# మొక్కలు నాటి, భవిష్యత్తు తరాలను కాపాడుదాం





-పర్యావరణ పరిరక్షణ - ప్రతి ఒక్కరి బాధ్యత, సర్పంచ్ పగడాల

తెలంగాణ పత్రిక, దమ్మపేట, జూన్ 05

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, వార్డు మెంబర్లతో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి బ్రతకాలి అంటే భూమి పై మొక్కలు ఉండటం కీలకం అని, అందరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కలను పెంచితే పెరిగి పెద్దవై ప్రస్తుతం మనకు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయి అన్నారు. ముఖ్యంగా సహజ వనరులు గాలి, నీరు, నేల కలుషితం చేయకుండా బాధ్యతగా ఉండాల్సిన అవసరం మన అందరి పై ఉంది అన్నారు. కాలుష్య నియంత్రణకై ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం అని మోటార్ సైకిల్ ని తగ్గించి నడవటం, సైకిల్ వాడటం అలవాటు చేసుకోవాలి అన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జ్యూట్, క్లాత్ బ్యాగ్ లను వినియోగించాలని అన్నారు. పురుగుమందులు రసాయన ఎరువులకు బదులుగా సహజ ఎరువులు వాడాలి. ఇవి నేల సారాన్ని పెంచి భూమిని కలుషితం కాకుండా చేస్తాయి అన్నారు. ఎలెక్ట్రిక్ వాహనాలు, సౌర విద్యుత్ వాడకం వైపు ప్రజలు మొగ్గు చూపాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, దాసరోజు రామారావు, శంకరవర అయ్యప్ప, పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, భీమా శ్రీనివాసరావు, కాకాని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌లో మెరిసిన జడ్పీహెచ్ఎస్ పినపాక విద్యార్థిని

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 5.

పినపాక మండలంలోని జడ్పీహెచ్ఎస్ పినపాక పాఠశాలకు చెందిన విద్యార్థి కోణా ప్రతీకా చౌదరి జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం ( ఎన్.ఎం.ఎం.ఎస్ ) స్కాలర్‌షిప్‌కు ఎంపిక అయింది .ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాల నుంచి ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థి 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం రూ. 12,000 చొప్పున స్కాలర్‌షిప్ పొందేందుకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన



ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థిని క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో విజయం సాధించిందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలు సాధించగలరని ఈ ఫలితం నిరూపించిందన్నారు.ఈ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# కోర్టు కేసులపై కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు కీలక సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం క్రైంజూలై 05: (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు డ్యూటీ అధికారులకు కేసుల పట్ల పూర్తి అవగాహన స్టేషన్ హౌస్ ఆఫీసర్లు కల్పించాలని సూచనలు చేశారు. బాధితులకు న్యాయం జరిగే విధంగా సమగ్రంగా కేసులను పర్యవేక్షించాలని ఆదేశాలను జారీ చేశారు. సమ్మన్స్, వారెంట్ల జారీలో



జాప్యం లేకుండా సకాలంలో సాక్షులకు మరియు నిందితులకు అందజేయాలని సూచించారు. కోర్టులో విచారణ నడిచే సమయంలో సాక్షులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూసుకోవాలని, సాక్షులకు కేసు వివరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. కేసులకు సంబంధించిన సీజ్ చేసిన ప్రాపర్టీని ఎప్పటికప్పుడు కోర్టులో హాజరు పరచాలి అని సూచనలు చేశారు.కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా కేసుల పరిష్కారంలో కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, కోర్టు లైజరింగ్ ఆఫీసర్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# నర్మెటలో బోర్ పట్టీల దొంగతనం

రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు

నంగునూరు, జూన్ 5(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోబోరు మోటార్ల పట్టీలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లుతున్నారు. దీంతో బోర్ మోటార్ల రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పట్టీల నుంచి మోటార్లు ఊడి బోరుబావిలో పడి ఇరుక్కు పోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. నర్మెటకు చెందిన మంకాల రాజు, గంధమల్ల లింగం, గందమల్ల కనకయ్య అనే ముగ్గురు రైతులు కలసి అప్పలాయ చెరువు రోడ్డులో లింగంపట్ల బాయి పక్కన బోర్లు వేసి, వాటిలో మోటార్లు బిగించి ఇరవై సంవత్సరాల నుంచి పంటలు సాగు చేస్తున్నారు. ఈ బోరుల మోటార్ల పైపట్టిలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. ఇంకొక పట్టి కూడా తీస్తే బోరు మోటార్ బోరు బాయిలో పడి పోయేది. బోర్ మోటార్ బోరు బావిలో పడిపోతే తమ వ్యవసాయం కుంటుపడేదని మంకాల రాజు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

# గూడూరులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు

గూడూరు మండల ప్రతినిధి:- జూన్ 5. (తెలంగాణ పత్రిక):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గూడూరు డివిజన్, గూడూరు రేంజ్ పరిధిలో శుక్రవారం రోజున సిబ్బంది అలాగే బేస్ క్యాంప్ సిబ్బందితో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. తదానంతరం సుమారు 50 మోటారు బైకులతో, బైక్ ర్యాలీ. గూడూరు గ్రామం నుండి మట్టేవాడ గ్రామం వరకు, సుమారు 15 కిలోమీటర్ల మేర నిర్వహించారు. తదుపరి ఆ గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో అటవీ చట్టాలు, తెలంగాణ అటవీ చట్టం, వన్యప్రానికి సంరక్షణ చట్టము అలాగే వాల్టా, ఇతర చట్టాల గురించి, గ్రామ ప్రజలకు, గ్రామసభ నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓలు. ఎమ్మార్పీ రావు, రమేష్, బుచ్చి బాబు, ఎఫ్ ఎస్ ఓ లు. నవీన్, మగ్బూలు, సోమయ్య, ఎఫ్బి ఓలు. రమేష్, శారద, ఇతరులు పాల్గొన్నారు.

# దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణ దినోత్సవం



కామారెడ్డి ,జూన్ 5,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ గట్టుమీది శంకర్ చెట్లను నాటి పర్యావరణ ప్రముఖ్యత ను తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రోహిణి,చిన్న గంగాధర్,శ్రీనివాస్,జి.రాజు,వినోద్,ఓంకార్ మేఘరాజ్,సరితా,గంగారాం,శ్రీ రాం తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

# వర్షాకాలం పంట సాగుకు రైతులు సిద్ధం

- డిఏపి బస్తాల కొరతతో ఆందోళన

ఇల్లంతకుంట జూన్ 5 తెలంగాణ పత్రిక

నైరుతి రుతుపవనాలు త్వరలో రాష్ట్రంలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో వర్షాకాలం పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇల్లంతకుంట మండలంలో ఖరీఫ్ దుక్కులు దున్ని, విత్తనాలు, ఎరువుల కోసం రైతులు సిద్ధమవుతుండగా డి ఏ పి బస్తాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మండలంలోని పలువురు రైతులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన డి ఎ పి బస్తా ధర 1350 మాత్రమేనని, అయితే మార్కెట్లో ఎక్కడా స్టాక్ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం యూరియా, డిఏపి ధరలను పెంచలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉందని తెలిపారు. డి ఎ పి లభించకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు 20:20:0, 28:28:0 వంటి కాంప్లెక్స్ ఎరువులను 1850 వరకు విక్రయిస్తున్నారని రైతులు వాపోయారు. వరి, పత్తి, పంటలకు దుక్కిలో డిఏపి వేయడం తప్పనిసరి కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున తక్కువ ధరకు లభించే డిఏపి బస్తాలను వెంటనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు వేదికల ద్వారా అందుబాటులో ఉంచి రైతులను ఆదుకోవాలని మండల రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మతల్లికి బోనాలు

-గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
-అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన మహిళలు
-శివసత్తుల పూనకాలు
-పోతరాజుల విన్యాసాలు

పాపన్నపేట, జూన్ 05:(తెలంగాణ పత్రిక)





పాపన్నపేట మండల పరిధిలోని యూసుఫ్ పేట గ్రామంలో శుక్రవారం పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే గ్రామస్తులు అమ్మవారి ఆలయంలో ఓడిబియ్యం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పురోహితుడు రమేష్ శర్మ, నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం సమయంలో మహిళలు కొత్త కుండలను రంగురంగులతో అలంకరించి, వాటిలో పసుపు, కుంకుమ, వేప ఆకులు నైవేద్యంతో సిద్ధం చేసిన బోనాలను తలపై ఎత్తుకొని మంగళహారతులు, డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనం, సాక సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి. గ్రామం చల్లగా చూడాలని, పంటలు బాగా పండాలని, అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

-అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా మహిళా నాయకులు కృషి చేయాలి

తెలంగాణ పత్రిక దమ్మపేట, జూన్ 4



కాంగ్రెస్ పార్టీకి మహిళలే వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో మహిళా నాయకులు కీలక పాత్ర పోషించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా కాంగ్రెస్ సమావేశంలో ఆయన పాల్గొని మహిళా నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, మహిళా విభాగం నాయకులు, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలతో మరింత అనుబంధం పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మహిళలు రాజకీయాలు, సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మహిళా కార్యకర్తల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సౌకర్యాల మెరుగుదల, చెరువుల అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు, విద్యా--వైద్య రంగాల్లో చేపడుతున్న చర్యలు, మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తోందని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను గ్రామస్థాయిలో తెలియజేయాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలకు వివరించాలని మహిళా నాయకులకు సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని, ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, పార్టీ చరిత్రను యువతకు తెలియజేయడంలో మహిళా నాయకులు చొరవ చూపాలని, ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చూడాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న మహిళా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే మహిళా నాయకులతో ప్రత్యేకంగా సమావేశమై మండలాల వారీగా పార్టీ పరిస్థితులు, ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. గ్రామస్థాయిలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# సాంకేతిక ఆధునీకరణకు టీజీఎన్‌పీడీసీఎల్ పెద్దపీట

-సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక





విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయమైన సేవలు అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడమే టీజీఎన్‌పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని సంస్థ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి పునరుద్ఘాటించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన ఆయన తంగళ్లపల్లి మండలంలోని రాంచంద్రాపూర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ల వారిగా ఏర్పాటు చేసిన బ్రేకర్ లను ప్రారంభించారు. దీని వలన పరిశ్రమలకు , గృహాలకు, వ్యవసాయానికి ప్రత్యేక ఫీడర్లు అందుబాటులోకి వచ్చాయని తద్వారా విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని చెప్పారు . అనంతరం నేరెళ్ల విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో ఏర్పాటు చేయనున్న 1.4 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించి, పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని చెప్పారు . తదుపరి సిరిసిల్ల స్టోర్స్‌ను తనిఖీ చేసిన సీఎండీ, సామగ్రి నిల్వలు, నాణ్యత ప్రమాణాలు, నిర్వహణ విధానాలను సమీక్షించారు. వర్షాకాలంలో సామగ్రి చెడిపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . అవసరం మేరకు క్షేత్ర స్థాయిలో ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం పెంపు చేపట్టాలని కోరారు . అనంతరం కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఈలు, ఏడీఈలు, డీఈలు, ఏఓలతో సమావేశమై విద్యుత్ సరఫరా, నిర్వహణ, వినియోగదారుల సేవలు, భద్రతా ప్రమాణాల అమలుపై సమీక్షించారు . ఈ సమీక్షలో నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని దిశా నిర్దేశం చేశారు . రెవెన్యూ లక్ష్యాలను మెరుగుపరుచుకోవాలని , ఆర్థికంగా మరింత బలోపేతం దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు . కాలిపోయిన , పని చేయని మీటర్లను మార్చాలని చెప్పారు. కొత్త సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలని చెప్పారు .వ్యవసాయ సర్వీసులు , టిజి ఐ పాస్ లో సర్వీసులు యుద్ధప్రాతిపదికన రిలీజ్ చేయాలన్నారు .అందరం కలసి కట్టుగా పని చేసి వినియోగ దారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంగా నిబద్ధత్తో పనిచేయాలని పిలుపు నిచ్చారు . తదనంతరం విద్యుత్ శాఖలో డిజిటల్ సేవలను మరింత విస్తరించేందుకు రూపొందించిన ఎల్టీఎంటీ (ఌమీ) యాప్‌ను ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మీటర్ల మంజూరు , క్షేత్రస్థాయి కార్యకలాపాల పర్యవేక్షణ, సేవల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. రుద్రవరం 33/11 కేవీ ఉపకేంద్రాన్ని సందర్శించిన సీఎండీ, జిల్లాలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన రియల్ టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఌఖీమీ) ను ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా స్థితిగతులను తక్షణమే పర్యవేక్షించి లోపాలను వేగంగా గుర్తించి పరిష్కరించవచ్చని పేర్కొన్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్ సేవల పునరుద్ధరణను వేగవంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (జుఌ) వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ప్రకృతి వైపరీత్యాలు, విద్యుత్ అంతరాయాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఈ వాహనం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ టి . వేణు మాధవ్ , డి.ఈ సిరిసిల్ల అంజయ్య , డి.ఈ వేములవాడ వెంకట రమణ డివిజన్ స్థాయి అధికారులు, ఇంజనీర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మానవుని మనుగడకు మొక్కే ఆధారం : ఎఫ్ ఆర్ ఓ స్నేహలత

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 5.



మొక్కలు భవిష్యత్తు యువతకు చక్కని జీవన ప్రమాణాలకు, ఆరోగ్యవంతమైన సమాజానికి ఎంతో దోహదపడుతుందని ఏడూళ్ల బయ్యారం ఫారెస్ట్ రేంజర్ స్నేహలత తెలిపారు. పినపాక మండలంలో ఏడూళ్ల బయ్యారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. మొక్కలతోనే మనం జీవిస్తున్నామని, వాటిని కాపాడితే మనకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. మండల ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక

ప్రజల ఉపాధి స్థితిగతులను అంచనా వేయడానికి జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) లో భాగంగా వేములవాడలో సర్వే కార్యక్రమం చేపట్టినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్‌ను కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందజేసి, సర్వే ప్రాముఖ్యతను వివరించారు. 2026 సంవత్సరానికి సంబంధించి ప్రజల ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి, ఆదాయ వనరులపై సమగ్ర సమాచారాన్ని సేకరించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన గ్రామాలు, పట్టణాల్లో ఈ సర్వే జరుగుతోందని చెప్పారు. మొదటి దశలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, విద్యార్హతలు, చదువు మానేసిన వారి వివరాలు, ఉన్నత విద్య, వృత్తి విద్యా



కోర్సులు, ఉద్యోగ స్థితి, స్వయం ఉపాధి వంటి వివరాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు.అలాగే రోజువారీ కూలీల పనిదినాలు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల స్వయం ఉపాధి ఆదాయం వంటి అంశాలను సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధునిక ఉపాధి రంగాలను దృష్టిలో ఉంచుకుని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేసే గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫారమ్ వర్కర్ల వివరాలను కూడా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో పనిచేసే వారి ఉపాధి వివరాలు సేకరిస్తామని



చెప్పారు.ఎంపికైన కుటుంబాలపై మూడు నెలల పాటు నెలకు ఒకసారి మొబైల్ ట్యాబ్ ద్వారా సర్వే నిర్వహించి ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎంపీఎస్ఓ తిరుపతి, కార్పొరేటర్ అన్నారం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ రోజా, బిల్ కలెక్టర్ ముంజ రమేష్ గౌడ్, మెప్మా సిబ్బంది వరాల శోభ, పోసు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



ఇల్లంతకుంట, జూన్ 5 తెలంగాణ పత్రిక

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీసీయూ పరిధిలో గల పాడి రైతుల పిల్లలకు శుక్రవారం స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్రహారం మేనేజర్ జి. రవీందర్ మాట్లాడుతూ, పాడి రైతుల అభ్యున్నతి కోసం కరీంనగర్ డైరీ 'పాడి రైతు భరోసా' స్కీంను అమలు చేస్తోందని తెలిపారు. ఈ స్కీంలో నమోదైన 27 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.800 చొప్పున మొత్తం రూ.21,600 నగదు ప్రోత్సాహకాన్ని అందజేసినట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంసీసీ అసిస్టెంట్ మేనేజర్ రాజిరెడ్డి, రూట్ సూపర్‌వైజర్ సి. హెచ్. వెంకట్ రాంరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు ఎం.డి. ఆరిఫ్, ఎం. వంశీ, బీసీయూ అధ్యక్షులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

-ఏఐఎఫ్డిఎస్రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి. జబ్బర్

కామారెడ్డి ,జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఉంది. ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలి. ప్రభుత్వ పాఠశాలలో సమయానికి అన్ని



సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్స్ ఇవ్వాలి. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను అరికట్టి, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో స్టేషనరీలను నిలిపివేసి, స్టేషనరీ పెట్టిన పాఠశాలల పర్మిషన్ రద్దు చేయాలి. వెంటనే (డిస్ట్రిక్ట్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ) వేయాలి ప్రతి పాఠశాల ఫీజు వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ ఉపాధ్యాయ ఎంఈఓ డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలలో పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు 25% కేటాయించాలని డిమాండ్ చేశారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో బడిబాట ప్రతిజ్ఞ (ప్లెడ్జ్) నిర్వహించి, అనంతరం అవగాహన ర్యాలీ చేపట్టారు.ర్యాలీలో భాగంగా ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పాఠశాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్‌పర్సన్ చిలుక అరుణ, ఎస్‌డీసీ చైర్‌పర్సన్ అరకాల లావణ్య, వైస్ చైర్‌పర్సన్ బొజ్జ సత్యనారాయణ, మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేద ప్రకాష్ జోషి, స్వామి, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోతే గాంధీభవన్లో వెయ్యి మందితోదీక్ష చేపడతాం

-షబ్బీర్ అలీ అనుచర కార్యకర్తల హెచ్చరిక

కామారెడ్డి, జూన్ 5,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణవాసిటీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకపోతే కామారెడ్డి నుంచి వెయ్యి మందితో గాంధీ భవన్లో దీక్ష చేపడతామని కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు సంచలన ప్రకటన చేశారు. అవసరం అయితే మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా షబ్బీర్ అలీ వర్గ నేతలు మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవుల్లో కొనసాగిన వారు డబ్బులకు అమ్ముడు పోయారన్నారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌లో కొనసాగుతూ బీఆర్ఎస్ కోవర్టుగా పని చేస్తున్నారని ఆరోపించారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఖతం కోసం ఆయన పని చేస్తున్నారన్నారు. పార్టీని భ్రష్టు పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్‌ను కొట్టినందుకు చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారని వారు గుర్తుచేశారు. నిజాయితీ కలిగిన షబ్బీర్ అలీపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ రెడ్డిపై తాము చేసిన ఆరోపణలకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్‌లో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల జూన్ 05 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్,మున్సిపల్ కౌన్సిలర్ బోయినపల్లి ప్రశాంత్ రావు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపల్లిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక

బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను గ్రామ సర్పంచ్ శ్రీమతి గంగాధర కావ్య--లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో



ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాలా ధర్మయ్య, జాగిరి వెంకటేష్, గంగినేని కరుణాకర్, ఎముండ్ల రమేష్, జాగిరి రమేష్, తోడేటి చంటి, శ్రీకాంత్, పూర్ణచందు, గంగాధర నరేష్, కరణ్, విష్ణు, మనోజ్, మిర్యాల రవీందర్ రెడ్డి, గొల్లపల్లి మొండయ్య, అలువాలా భూమయ్య, సావనపల్లి గంగయ్య, గంగాధర ప్రేమ్, ఆనందం, అరుణ్ కుమార్, కన్నం రాజు, నేరెళ్ల మునిందర్ గౌడ్, కంకణాల చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో బడిబాట ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులకు అవగాహన

నంగునూరు, జూన్ 5(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని రాంపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని మగ్దుంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ పాఠశాల వయస్సు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి సుధాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, క్రీడా సదుపాయాలు, ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేక మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకున్నారని,



ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తును బంగారుమయం చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు విద్య అవసరాన్ని వివరించి పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బొల్లు తిరుపతి, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, దీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, ముస్లి రాజయ్య, విద్యార్థులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కన్నతల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

-ఖమ్మం జిల్లాలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం..
-పిలుపునిచ్చిన బీజేపీ నేత రంగారాజు రుక్మారావు





ధర్మఘంట జూన్ 5 ఖమ్మం

ప్రతి ఒక్కరూ తమ కన్నతల్లి పేరుతో ఒక మొక్కను నాటి, ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారాజు రుక్మారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలోని ఎదలాపురం మున్సిపాలిటీ, వైరా మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో కలిసి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంగారాజు రుక్మారావు మాట్లాడుతూ..
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు "ఏక్ పేడ్ మా కే నామ్" అనే ఒక అద్భుతమైన పిలుపునిచ్చారని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో, ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించేలా ఇదొక ప్రజా ఉద్యమంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 2014 నుంచే పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించేలా అనేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 260 కోట్లకు పైగా మొక్కలు నాటడం ద్వారా భారతదేశాన్ని హరితమయం చేస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కేంద్రం గొప్ప కృషి చేస్తోందని కొనియాడారు.
ప్రకృతిని కాపాడుకోవడం, వాతావరణ సమతుల్యతను పరిరక్షించడం ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని, ఇది మనందరి కనీస బాధ్యతని రుక్మారావు స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ ప్రజలందరూ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రతి ఇంట్లో తల్లి పేరుతో ఒక మొక్కను నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ నాయక్, జిల్లా కో-కన్వీనర్ శ్రీరామనేని మణి, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి సాయి, వేల్పుల సుధాకర్, ఆర్వీఎస్ యాదవ్, కోటమర్తి సుదర్శన్, సత్తి నాగరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసును గెలుచుకున్న మహిళా నాయకురాలు మన పాల్వంచ దుర్గ







- ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన మహిళా నేతగా గుర్తింపు...!
- వచ్చే జెడ్పిటిసి ఎన్నికలలో సత్తా చాటేం దుకు పక్కా వ్యూహాలతో ముందుకు...?
- పార్టీలకు అతీతంగా పెరుగుతున్న ఆదరణ,పినపాక బరిలో మూడో ప్రత్యామ్నాయం గా పాల్వంచ దుర్గ....?

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 5.

పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పాల్వంచ దుర్గ పేరు రోజురోజుకు ప్రాధాన్యత సంతరించుకుంటోంది. అధికారంలో లేకపోయినా ప్రజా సేవనే లక్ష్యంగా తీసుకుని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మనసులను గెలుచుకుంటున్నారు. దీంతో పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో మణుగూరు మాజీ జడ్పీటీసీ సభ్యురాలు పాల్వంచ దుర్గ పేరు మూడో ప్రత్యా మ్నాయంగా వినిపిస్తోంది. ప్రజా సమస్య ల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తూ, నియోజకవర్గంలోని పలు అంశాలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకురాలిగా ఆమె గుర్తింపు పొందుతున్నారు. అధికారం లేకపోయినా ప్రజా సేవే పర మావధిగా ముందుకు సాగుతూ ప్రజల మనసులను గెలుచు కుంటున్న మహిళా నాయకురాలిగా మాజీ జడ్పీటీసీ సభ్య రాలు పాల్వంచ దుర్గ గుర్తింపు పొందుతున్నారు. రాజకీయ పదవులు లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

-ప్రజల మౌలిక సదుపాయాల కోసం నిరంతర పోరాటం :

నియోజకవర్గంలోని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీరు, భూ హక్కులు, సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారు. ప్రజల అవసరాలు, సమస్యలపై స్పందిస్తూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల సమస్య లపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, వారి అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ప్రజల ఆదరణ పొందుతున్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, సమస్య వచ్చి న ప్రతిసారి ముందుండి స్పందించడం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసు కొచ్చింది. అధికారం అనేది ప్రజలకు సేవ చేయడానికి ఒక సాధనం మాత్రమేనని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే పదవులు అవసరం లేదని తన పనితీరుతో నిరూపిస్తూ పాల్వంచ దుర్గ ముందుకు సాగుతున్నారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ, సేవా కార్యక్రమాల ను విస్తరిస్తూ పినపాక నియోజకవర్గంలో ప్రభావవంతమైన మహిళా నాయకురాలిగా ఎదుగుతున్నారు. ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న రహదారులు, విద్యుత్, తాగునీటి సమస్యల పరిష్కారానికి పాల్వంచ దుర్గ నిరంతరం కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.

-సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల తరఫున పోరాటం:

కరకగూడెం మండలం లోని కన్నయ్యగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగారుగూడెం గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెబుతున్నారు. అలాగే మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు ప్రాంత గిరిజనుల పోడు భూముల పట్టాల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన పేద గిరిజను లకు పట్టాలు అందేలా కృషి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ తో పినపాక రాజకీయాల్లో పాల్వంచ దుర్గ పేరు మరింత ప్రాధాన్యత సంతరించు కుంటోందని రాజకీయ వర్గాలు చర్చించు కుంటున్నాయి. రానున్న రాజకీయ పరిణామాల్లో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. అలాగే ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానం టూ ముందుకు సాగుతూ, వారికి అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, నియోజక వర్గంలో విస్తృతంగా పర్యటించడం ద్వారా ప్రజల్లో ఆమెకంటూ ఒక ప్రత్యేక మైన ఇమేజ్ ఏర్పడుతుంది. అధికారంలో ఉన్నా, లేకపోయినా సమస్యల పరిష్కా రంలో ఆమె ముందుండే ఆమెనే ప్రత్యా మ్నాయ నాయకురాలిగా నియోజకవర్గ ప్రజలు గుర్తిస్తున్నారు. అధికారం అనుభ వించి ఐదు సంవత్సరాలు గడిచి కనుమరుగైన ఎందరో నాయకులు ఉన్న పాల్వంచ దుర్గ మాత్రం, వారందరికీ ధీటుగా నిత్యం ప్రజాక్షేత్రంలో పనిచే యటం ప్రజల కష్ట సుఖాలలో భాగ స్వామ్యం కావడం ఆమెను నియోజకవర్గ ప్రజలు అడుగడుగున ఆదరిస్తున్నారు.దీంతో నియోజక వర్గంలో తిరుగులేని మహిళా నాయకురాలిగా ఎదుగుతున్న పాల్వంచ దుర్గ తనదైన ముద్ర వేస్తూ తిరుగులేని మహిళా నాయకురాలిగా ఎదుగుతున్నారనే అభిప్రాయం వ్యక్తమ వుతోంది. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఆమె ప్రజలకు మరింత చేరువ వుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ఆమెకు ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తోంది. గిరిజనులు, మహిళ లు, యువత సమస్యలపై చొరవ చూపు తూ ప్రజా ప్రతి నిధిగా తనబా ధ్యతను సమ ర్థవం తంగా నిర్వర్తిస్తున్నా రని స్థాని కులు పేర్కొంటు న్నారు.

-నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశం...?

కరకగూడెం, మణుగూరు మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషి రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాం శంగా మారింది. ప్రజలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తుండటంతో పినపాక నియోజకవర్గంలో ఆమె రాజకీ య ప్రాధాన్యం క్రమంగా పెరుగుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లో పినపాక రాజకీయాల్లో పాల్వంచ దుర్గ కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న మహిళా నాయకురాలిగా ఆమె గుర్తింపు మరింత బలపడుతోందని స్థానిక రాజకీయ వర్గా లు భావిస్తున్నాయి. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ, ప్రతి సమస్యను తన సమస్యగా భావించి స్పందించే నాయకురాలిగా పాల్వంచ దుర్గ గుర్తింపు పొందుతున్నారు.ప్రజల విశ్వాసాన్ని సొంతం చేసుకుంటూ, సేవా కార్యక్రమాలతో ముందుకు సాగు తున్న పాల్వంచ దుర్గ భవిష్యత్తులో పినపాక నియోజకవర్గ రాజకీయాల్లో మరింత కీలక శక్తిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండటం, అధికారు లను కలుసుకుని సమస్యల పరిష్కారా నికి కృషి చేయడం, నియోజకవర్గమంతా విస్తృతంగా పర్యటించడం ద్వారా పాల్వంచ దుర్గకు మహిళలు, యువత, గిరిజన వర్గాల్లో మంచి ఆదరణ లభిస్తోం ది. ఇటీవల పినపాక రాజకీయాల్లో ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న నాయకత్వాలపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, పాల్వంచ దుర్గ పేరు కూడా బలంగా వినిపిస్తోంది. ప్రజల తో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ, సేవా కార్యక్రమాలను విస్తరిస్తుండటంతో రానున్న జడ్పీటీసీ ఎన్నికల్లో ఆమె కీలక శక్తిగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నా యి. ప్రజా సమస్యలపై నిరంతర పోరా టం, సేవా దృక్పథం, గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ, ప్రజలకు అందు బాటులో ఉండే నాయకత్వం వంటి అంశాలు పాల్వంచ దుర్గను పినపాక నియోజకవర్గంలో ప్రభావవంతమైన మహిళా నాయకురాలిగా నిలబెడుతు న్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# విద్యకు పునాది.. ప్రీ ప్రైమరీ పాఠశాలలు

-జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల జూన్ 05 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి





2025 -2026 విద్యా సంవత్సరంలో జగిత్యాల జిల్లాలో ప్రీ ప్రైమరీ పాఠశాలలు 51 ప్రారంభించడం జరిగిందని 2026 2027 విద్యా సంవత్సరంలో 69 ప్రీ ప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి రాము అన్నారు. ఈరోజు మేడిపల్లి మండలంలోని ఎంపీపీ ఎస్ పోరుమల్ల పాఠశాలలో గత 36 రోజులుగా సమాజం భాగస్వామ్యంతో నిర్వహించబడుతున్న కరాటే సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కరాటే ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ పాఠశాలలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ఆటల ద్వారా ఆనందభరితమైన వాతావరణంలో విద్యాబోధన అందించి వారి విద్యాభ్యాసానికి బలమైన పునాది వేయడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రీ ప్రైమరీ పాఠశాలలో చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా బొమ్మలు, టెడ్డీబేర్లు, విద్యా సంబంధిత ఆట వస్తువులు ఆకర్షణీయమైన గోడ చిత్రాలు,గ్రీన్ మ్యాట్లు, గ్రీన్ బోర్డులు ప్రత్యేక లెర్నింగ్ కార్నర్లు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయురాలు ఒక ఆయమ్మ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. చిన్నారులు పాఠశాల పట్ల ఆసక్తి పెరగడంతో పాటు ప్రాథమిక విద్యకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పై పడే ఆర్థిక భారం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని తెలిపారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలు చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తాయని ప్రతి తల్లిదండ్రి తమ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను సమీప ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎస్ పోరుమళ్ళలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలను వారు ప్రారంభించారు అనంతరం 36 రోజుల కరాటే వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ వినోద్,మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మాజీ సింగిల్ ఉండే చైర్మన్ భూమి రెడ్డి,పిఆర్టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,యల్లా అమర్నాథ్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి,ఎస్టియు నాయకులు హరి కిరణ్ శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కొదురుపాక రౌండప్ బోర్డు, మరియు బస్సు షెల్టర్, వెంకట్రావు పల్లి, బస్ షెల్టర్ నిర్మాణం, పనులు ఎప్పుడు చేపడతారు

-ప్రయాణికుల కనీస మౌలిక వసతుల ను గుర్తించి,సమస్యలను పరిష్కరించండి
-సిపిఎం పార్టీ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 05, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వెంకట్రావుపల్లి, మరియు కొదురుపాక, స్టేజీల వద్ద బస్సు షెల్టర్ , మరియు మహిళలకు టాయిలెట్ సౌకర్యం,నిర్మాణం చేయకపోవడం వల్ల అలాగే రౌండప్ బోర్డు సుందరీకరణ పనులకు నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల అలాగే మరియు ఇక్కడున్న మహిళలు బస్ షెల్టర్,టాయిలెట్, లేక,అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కూర్చోవడానికి వసతులు లేక మహిళలు చాలా ఇబ్బంది పడుతున్న కూడా ఈ ప్రాంతం పాలకులు దృష్టి పెట్టకపోవడం అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభివృద్ధి విషయంలో దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమైన విషయం. మరి ఈ ప్రాంతం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు రేపో, మాపో,3,సంవత్సరాలు పూర్తి కావస్తున్న కూడా ఇప్పటివరకు కూడా మహిళలకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయ లేకపోవడం ,మరియు ఒకసారి ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ ఇప్పటికైనా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి, మరియుమహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన బస్సు షెల్టర్లు అలాగే టాయిలెట్లు, మరియు రౌండ్ బోర్డ్ సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టాలని ఈ సందర్భంగా మహిళల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురి జాల శ్రీధర్ పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి రహదారినీ స్తంభింపచేస్తామని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే స్థల సేకరణ జరిపి, యుద్ధ ప్రాతిపదికన, బస్, షెల్టర్, మరియు మహిళలకు టాయిలెట్ సౌకర్యం, ఏర్పాటు చేయాలని, అలాగే రౌండ్ అప్ బోర్డ్ చౌరస్తా సుందరకరణ పనులు చేపట్టాలని,మండల సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజా ల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు మండల నాయకులు కుడుకల గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం

-చట్ట ప్రకారం పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది..
-ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరం..
-పుష్కరాలకు సకల సౌకర్యాలు కల్పిస్తాం..
-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జూన్ 05 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి






ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర అభివృద్ధికి భూనిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్ర అభివృద్ధి, పుష్కర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు, భూనిర్వాసితులతో మంత్రి శుక్రవారం ధర్మపురిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి ముందుకు సాగుతామని తెలిపారు. 2017 -18 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలు ఎవ్వరిని ఇబ్బందులకు గురి చేయమని మంత్రి అన్నారు. ఇప్పటికే పలుమార్లు భూ నిర్వాసితులతో నెలలుగా చర్చలు జరిపామని శనివారం మరో దఫా చర్చలు నిర్వహిస్తామని మంత్రి అడ్లూరి తెలిపారు. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోరకు స్థానికులంతా సహకరించాలని ఎవరు క్షేత్ర అభివృద్ధిలో రాజకీయాలు చేయద్దని మంత్రి ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలని అభివృద్ధి విషయంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. దేశం నలుమూలల నుండి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు సేకరిస్తున్న భూములు,ఇల్లు కోల్పోతున్న వారు పెద్ద మనసుతో సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. పుష్కరాలకు రూ. 117కోట్లు.. 2027 జూన్ లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మొదటి విడతగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి,కోటి లింగాలకు రూ. 117 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బైపాస్ రోడ్లు,పార్కింగ్ స్థలాలు,పుష్కర ఘాట్లు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. మరిన్ని సౌకర్యాల కోసం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని త్వరలోనే నిధులు సాధించి పుష్కరాలకు ముందే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. సమీక్ష సమావేశంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ రాజా గౌడ్,ఆర్డీఓ మధుసూదన్,ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మితో పాటు దేవాదాయ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు

-అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి శాఖ

కామారెడ్డి ,జూన్ 5, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ కామారెడ్డి నగర శాఖ ఆధ్వర్యంలో నారాయణ ప్రైవేట్ పాఠశాల తో పాటు పలు పాఠశాలలో అక్రమంగా స్కూల్ యూనిఫామ్ మరియు పుస్తకాలు అమ్ముతూ వ్యాపారం చేస్తున్న అలగే పాఠశాలలో హై స్కూల్ పర్మిషన్స్ లేకపోయిన తరగతి గదులు నడుపుతున్న కనీసం డిఇఓ గారు ఎంఈఓ గారు చర్యలు తీసుకొని పక్షంలో ఆ కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలలకు ప్రిన్సిపలగా వ్యవరిస్తున్నారు ఈ రోజు కామారెడ్డి ఎంఈఓ గారు నారాయణ పాఠశాలను తనిఖీ చేసి అక్కడ యూనిఫార్మ్స్ ఉన్నాయని నిర్ధారించి అలాగే ఆ పాఠశాలకు 9 మరియు 10వ తరగతిలకు అనుమతులు లేకపోయినా అడ్మిషన్స్ చేస్తున్నారని నిర్ధారించి కూడా పాఠశాల పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టుకొని అక్కడినుండి వెళ్లిపోవడమే కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలకు ఒక ప్రిన్సిపల్ లాగా వ్యావరిస్తున్నారు అనేది నిదర్శనం. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని గతంలో డీఈఓ గారికి ఎంఈఓ గారికి వినతి పత్రాలు ఇచ్చిన ఎవరు కూడా స్పందించకపోవడం కామారెడ్డి ప్రజలు అవమానకరంగా భావిస్తున్నాం. మరి ఇప్పటికైనా స్పందిస్తారా లేక పేద విద్యార్థుల కుటుంబాల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తారా చూడాలి ప్రభుత్వ అధికారుల పనితీరు ఇలాగే గాఢ నిద్రలో కొనసాగితే రానున్న రోజుల్లో కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలకు బంధు ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

# 33/11కేవి విద్యుత్ ఉపకేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన పోచారం కాసుల

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 5



కోటగిరి మండలంలోని ఏత్తొండ క్యాంప్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా నూతనంగా నిర్మించిన 33/11ని విద్యుత్ కేంద్రాన్ని లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... కులమత తరతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని. ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగాకుండా ఉండేందుకే విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు .నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశలు చేశారు. ఎత్తోండా గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో చైర్మన్. కాసుల బాలరాజు, విద్యుత్ ఎస్. ఈ. రాజేశ్వర్,డి. ఈ.లు వెంకటరమణ, ముక్తార్, ఆర్డీఓ. విజయకుమారి, తహసీల్దార్. కే. గంగాధర్, ఎంపీడీఓ. విష్ణు,ఏఎంసీ. చైర్మన్. హన్మంత్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు. బర్ల మధుకర్, సర్పంచులు. విరమణి అర్జున్, శ్వేత సూర్యకాంతు, ఏ.ఈ. బుజ్జిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. షాహిద్, మాజీ జడ్పీటీసీలు. శంకర్ పటేల్, పుప్పాల శంకర్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మండల ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ మహిళ సంఘ భవనం ప్రారంభోత్సవం

-మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
-మహిళ సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలకు కృషి చేస్తుంది...ఎమ్మెల్సీ శంకర్ నాయక్





మాడ్గులపల్లి//నల్గొండ//జూన్ 05:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండల పరిధిలోని ఇసుకబావి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సమైక్య కార్యాలయ భవనాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల మహిళలు తమ సమావేశాలు నిర్వహించుకోవడానికి, వ్యాపార ప్రణాళికలు రచించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మహిళలు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ నూతన భవనంలో గ్రామ సమైక్య ప్రతినిధులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, రికార్డుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఆర్ఐ, పంచాయతీరాజ్ ఏఈ, ఏపిఎమ్, సర్పంచ్, వార్డ్ మెంబర్స్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు, వివోఏ లు మరియు పెద్ద సంఖ్యలో పొదుపు సంఘాల మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ ఇంటర్ కాలేజీలో విద్యార్థు లను చేర్పించాలని ఇంటింటి ప్రచా రంలో పాల్గొన్న 30 వ వార్డు కౌన్సి లర్ వీస.లయిక్ అహ్మద్.

యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:



రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్ఇంటర్ మీ డియట్ కాలేజీలో చేర్పించలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న 30 వ వార్డు పహడినగర్ కౌన్సిలర్ వీస.లయిక్ అహ్మద్ భువనగిరి పట్టణం స్వర్ణగిరి టెంపుల్ దగ్గర్లో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ బా య్స్ స్కూల్ ఇంటర్ కాలేజీలో వి ద్యార్థులను చేర్పించాలని 30వ వార్డు పహడినగర్ లో కౌన్సిలర్ వీస.లయిక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇంటింటికి అధ్యాపకులతో కలసి ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో కాలేజీలో 5వ తరగతి నుంచిఇంటర్మీడియట్ వరకుఅడ్మి షన్లు ఉన్నాయని వారు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఒక్క విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్ష రూపాయ లు ఖర్చు పెడుతుందని వారు అన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ విద్యార్థు లు బీ.సీ విద్యార్థులు సద్వినియో గం చేసుకోవాలని వారు కోరారు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల కు అండదండగా ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా వారు ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణులైన మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ వి ద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలి

-విద్యా వైద్య రంగాలలో దోపిడిని అరికట్టాలి
-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 5:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో అనేక సమస్యలతో ప్రజలు నిత్యం సతమతం అవుతున్నారని ఆ సమస్యలను అధ్యయనం చేసి వాటికి తగిన ఉద్యమాలను చేపట్టాలని సిపిఐ ఎం రాష్ట్ర సభ్యులు డబ్బికారు మల్లేష్ కోరారు. శుక్రవారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో డివిజన్ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా వైద్య రంగాలలో దోపిడీ జరుగుతుందని కోట్లాది రూపాలు అధిక ఫీజులు డొనేషన్ రూపంలో కార్పొరేట్ సంస్థలు దండుకుంటున్నాయని వాటిని అరికట్టాలని వారు సూచించారు. విద్యా వైద్యం నిరుద్యోగం ఇల్లు ఇళ్ల స్థలాలు పేదలకు 14 రకాల నిత్యవసర సరుకులను రేషన్ షాపుల ద్వారా అందించడం చైత్ర సమస్యలపై ఈ నెల నుంచి ఆగస్టు వరకు డివిజన్ వ్యాప్తంగా ఆయా నాయకత్వం క్షేత్రస్థాయిలో చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయడానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్యానికి తాము కట్టబడి ఉన్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో అమలు చేయటం లేదని వారు విమర్శించారు. కొన్ని కార్పొరేట్ శక్తులు తమ ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారని ఈ విషయం ప్రభుత్వానికి తెలిసిన ఎందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావడం లేదని వారు ప్రశ్నించారు. ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో విద్యా వైద్యం గురించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి సమయం కావాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరే పల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ రాగిరెడ్డి మంగారెడ్డి పరశురాములు వినోద్ నాయక్ రౌ శీడు శీను పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి నాయకులు రామ్మూర్తి దయానంద్ కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నార్ణు

# నూతన ఎస్సై జి. శ్రీనివాస్ పదవి బాధ్యతలు స్వీకరణ

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 5.



నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న కోటగిరి మండల కేంద్రానికి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు జి. శ్రీనివాస్ స్వీకరించారు. ఆయన నిర్మల్ టౌన్ నుండి బదిలీపై వచ్చి కోటగిరి నూతన ఎస్సైగా బాధ్యతలను స్వీకరించారు. కోటగిరిలో విధులు నిర్వహించిన ఎస్ఐ. సునీల్ నిజామాబాద్ లోని ఐదవ టౌన్ ఎస్సైగా బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీనివాస్ పాత్రికేయులతో మాట్లాడుతూ... మండల ప్రజా ప్రతినిధులకు మండల కేంద్రంలోని ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ విధి నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా బాధ్యతలను చేపడుతానని పాత్రికేయులతో తెలిపారు.

# అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి

ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలి.జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 5:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం అర్ధరాత్రి కళాలవాడలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం కాగా ఆ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటన తీవ్ర విషదాన్ని మిగిలించింది. ఈ ప్రమాదంలో చంద్రమ్మ ఆమె మనుమడు లక్ష్మణ్ మనవరాలు ప్రణీతి నిద్రలో ఉండగానే మంటల్లో చిక్కుకొని మృతి చెందారు. అ విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి సంఘటన స్థలాన్ని శుక్రవారం ఉదయం సందర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును పోలీసుల ద్వారా వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని కోరారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని వారు కోరారు. ఆయనతోపాటు సిపిఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి, మల్లు గౌతంరెడ్డి, సిపిఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు, ఉన్నారు.

# చరిత్రకు పుట్టినిల్లు అభివృద్ధికి చిరునామా

మన కామారెడ్డి జిల్లా సంపూర్ణ విశ్లేషణ

కామారెడ్డి గడ్డ పుట్టుపూర్వోత్తరాలు, పాలించిన మహానుభావులు, నేటి అభివృద్ధి గురించి నా మనసులోని మాట మీ ముందు ఉంచుతున్నాను అని అఖిల భారత ఓసి సంఘం జాతీయ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి వివరించారు.



**కామారెడ్డి పేరు ఎలా వచ్చింది? పాలించిన రాజులు ఎవరు?**

కామారెడ్డికి ఆ పేరు దోమకొండ కోటను పాలించిన చిన్న కామిరెడ్డి మహారాజు పేరు మీదుగా వచ్చింది. ఆయన క్రీ.శ. 1600 నుండి 1640 వరకు ధర్మంగా, న్యాయంగా ఈ ప్రాంతాన్ని పాలించారు. అంతకు ముందు ఈ ఊరి పేరు కొడూరు హనుమండ్ల గుడి, కిష్టమ్మ గుడి, వేణుగోపాల స్వామి గుడి, విట్టలేశ్వర గుడి మన ఊరి వేల సంవత్సరాల చరిత్రకు సజీవ సాక్ష్యాలు.

**మనల్ని పాలించిన రాజవంశాలు:**

అస్మక మహాజనపదం, శాతవాహనులు: తెలుగు నేల తొలి వెలుగులు.

కాకతీయులు:బి కాకర్త్య గుండన మహారాజు పాలించారు. మాచారెడ్డి మండలం బండ రామేశ్వర పల్లి రాజరాజేశ్వర స్వామి గుడిలో ఆయన శాసనం ఇప్పటికీ ఉంది. కాకతీయుల పాలనలో చెరువులు, గుడులు వెలిశాయి. కొండవీడు రెడ్డి రాజులు1325-1448 వరకు సుభిక్షంగా పాలించారు. కామినేని వంశం దోమకొండ కోటను నిర్మించి 300 ఏళ్లు పాలించిన ధర్మమూర్తులు. నిజాం నవాబులు:బి 1724 నుండి 1948 వరకు హైదరాబాద్ సంస్థానంలో భాగంగా ఉన్నాం.

**దోమకొండ సంస్థానం తెలుగు నేల కీర్తి కిరీటం**

మన కామారెడ్డి గడ్డకు వన్నె తెచ్చిన సంస్థానం దోమకొండ సంస్థానం కామినేని వంశ రాజులు ఈ కోటను నిర్మించి, కళలను, కవులను, పండితులను పోషించారు. దోమకొండ కోట గోడలు నేటికీ ఆ రాజుల పరాక్రమాన్ని, పరిపాలనా దక్షతను చెప్తాయి. దోమకొండ రాజులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునేవారు. చెరువులు తవ్వించారు, గుడులు కట్టించారు, బాటసారులకు సత్రాలు వేయించారు. హిందూ ధర్మాన్ని కాపాడారు. నేటికీ దోమకొండ సంస్థానం వంశీయులు ప్రజల్లో గౌరవంగా బతుకుతున్నారు. వారి ఆశీస్సులు కామారెడ్డి జిల్లాపై ఎప్పుడూ ఉండాలి.

**కామారెడ్డి కింద ఉన్న ఇతర సంస్థానాలు:**

బాన్సువాడ సంస్థానం - పూర్వం "బానవాసవాడి-70 అని పిలిచేవారు.

వ్యవసాయానికి పెట్టింది పేరు. ఎల్లారెడ్డి సంస్థానం విద్యకు, వైద్యానికి పేరు. కౌలాస్ కోట సంస్థానం చరిత్ర గలిగిన కోట.

ఈ సంస్థానాల రాజులందరూ ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకున్నారు. పాలనలోనే కామారెడ్డి ప్రాంతం సస్యశ్యామలమైంది. పోలీస్ పటేల్, మాలి పటేల్ వ్యవస్థ - అప్పటి పరిపాలన. నిజాం కాలంలో ప్రతి గ్రామానికి పోలీస్ పటేల్, మాలి పటేల్, పట్వారీ అనే పెద్ద మనుషులు ఉండేవారు. వీళ్లు లేనిదే గ్రామ పాలన సాగేది. పోలీస్ పటేల్ఊరికి పెద్ద దిక్కు. గొడవలు పరిష్కరించేవారు. దొంగల భయం లేకుండా కాపలా కాసేవారు. పన్నులు సరిగా వసూలు చేసి నిజాం సర్కారుకు పంపేవారు. ఊరి లెక్క మొత్తం ఆయన దగ్గర ఉండేది. మాలి పటేల్ఎవరి పొలం ఎంత, ఎవరు ఎంత పన్ను కట్టాలి అని లెక్క రాసేవారు. భూమి కొలతలు వేసేవారు. పటేల్ అంటే ఊరికి ఒక గౌరవం, ఒక నమ్మకం.బి పటేల్ రాజిరెడ్డి గొప్పతనంఎంఎల్బి1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ దయవల్ల మనకు నిజాం పాలన నుండి విముక్తి వచ్చింది. ఆ తర్వాత పటేల్ వ్యవస్థ పోయి వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వచ్చింది. కామారెడ్డి ప్రజల గుండెల్లో పోలీస్ పటేల్ రాజిరెడ్డి ఎప్పటికీ నిలిచిపోయారు. ఆయన స్వాతంత్ర్యం వచ్చాక వీఆర్వోగా పనిచేశారు. పోలీస్ పటేల్ ఇంట్లో పుట్టి, ప్రజాసేవ ఒంటబట్టించుకున్నారు.

**రాజిరెడ్డి అంటే ఎందుకు అంత గౌరవం?**

నిజాయితీబి ఆయన హయాంలో ఒక్క ఎకరం భూమి రికార్డు కూడా తప్పుగా రాయలేదు. లంచం అనే మాట ఎరుగరు. పేదోడి కన్నీళ్లు తుడిచే మనిషి.అన్ని పార్టీల వాడు:బి కాంగ్రెస్ అయినా, టీడీపీ అయినా, టీఆర్ఎస్ అయినా, బిజెపి అయినా, కమ్యూనిస్టు అయినా - "రాజిరెడ్డి అయితే న్యాయం జరుగుతుంది" అని అందరూ నమ్ముతారు. ఆయన ఎప్పుడూ పార్టీలు చూడలేదు, మనుషుల్ని చూశారు. నేటికీ పెద్ద దిక్కు:బి రిటైర్ అయ్యి 20 ఏళ్లు దాటినా, కామారెడ్డిలో ఏ పెళ్లి జరిగినా, ఏ చావు జరిగినా, ఏ భూమి తగాదా వచ్చినా "ముందు పటేల్ ని పిలవండి" అంటారు. ఆయన మాటకు ఎదురులేదు. ఊరికి పెద్ద మనిషి అంటే ఆయనే ఇలాంటి నిజాయితీ గల, నిబద్ధత గల అధికారులు ఈ రోజుల్లో దొరకడం కష్టం. రాజిరెడ్డి కామారెడ్డికి దొరికిన వరం. ఆయన లాంటి వాళ్లు మరింత మంది రావాలి.

**కామారెడ్డి - వ్యవసాయమే జీవనాధారం, మంచి మనుషుల గడ్డ**

మన కామారెడ్డి పూర్తిగా వ్యవసాయం మీద బతికే జిల్లాఇక్కడి మట్టిలో పసిడి పండుతుంది. ఇక్కడి మనుషులు బంగారం. చాలా మంచివాళ్లు, అమాయకులు, ముక్కుసూటి మనుషులు. కష్టపడి పనిచేసుకుంటారు, అన్నం పెట్టి ఆదరిస్తారు. పాత కాలంలో మన ప్రాంతంలో చెరకు విపరీతంగా పండేది. ఇందిరా షుగర్స్, గాయత్రి షుగర్స్ అనే రెండు పెద్ద ఫ్యాక్టరీలు ఉండేవి. రైతులు చెరకు వేసి హాయిగా బతికేవారు. ప్రతి ఇంట్లో నల్లబెల్లం వండేవారు. ఆ బెల్లం వాసన ఊరంతా గుమగుమలాడేది. ఆ రుచి ఇప్పటి పిల్లలకు తెలియదు. మొక్కజొన్న కూడా కళ్లకి అందినంత దూరం పండేది. పశువులకు మేతకు, మనుషులకు తిండికి కొదవ ఉండేది కాదు. వరి, పసుపు, పత్తి, కంది మన ప్రధాన పంటలు. నిజాంసాగర్ ప్రాజెక్ట్, మంజీరా నది మన పొలాలకు ప్రాణం పోస్తున్నాయి. అందుకే మన జిల్లాను"తెలంగాణ వరి కూడు" అని గర్వంగా పిలుచుకుంటాం. వందల కొద్దీ రైస్ మిల్లులు, బీడీ కార్మికులు మన జిల్లాకు ఆయువుపట్టు.

**స్వాతంత్ర్యం తర్వాత మన ఎమ్మెల్యేలు - ఎవరు ఏం చేశారు?**

1952 నుండి మనకు సేవ చేసిన ఎమ్మెల్యేలు:

1952: వి వెంకట్రావు,, జి. విట్టల్ రెడ్డి 1957: టి ఎన్ సదాలక్ష్మి- మన తొలి మహిళా ఎమ్మెల్యే, దళితుల ఆడబిడ్డ । 1962: విఠల్ రెడ్డి గారి వెంకటరమరెడ్డి । 1967: ట్టల్ ఏం రెడ్డి। 1972: వై సత్యనారాయణ । 1978: బి బాలయ్య బి బాలయ్య। 1983: పార్సి గంగయ్య । 1985: ఏ కృష్ణమూర్తి । 1989: మహమ్మద్ అలీ షబ్బీర్। 1994: గంప గోవర్ధన్ । 1999: । 2004: యూసఫ్ అలీ, షబ్బీర్ అలీ । 2014, 2018: గంప గోవర్ధన్। 2023: కె.వి రమణారెడ్డి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

# అర్ధరాత్రి ఘోర ప్రమాదం గ్యాస్ సిలండర్ పేలి ముగ్గురు మృతి





మిర్యాలగూడ ప్రతినిధి//జూన్ 5:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కలాల్ వాడ లో అర్థరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో నిప్పురవ్వలు రావడం తో గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సజీవ దహనం అయ్యారు. మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం గురువారం అర్ధరాత్రి ఈదురుగాలులకు విద్యుత్ తీగ తెగి రేకుల పై పడింది. దీంతో నిప్పు రవ్వలు లేచి మంటలు అంటుకున్నాయి. ఈ మంటల దాటికి గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన అమ్మమ్మ వనం చంద్రకళ (45) మనవడు లక్ష్మణ్ (16) మనవరాలు ప్రణతి 14లు సజీవ దహనం అయ్యారు. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేదు. భారీ శబ్దంతో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనతో మంటలు క్షణాల్లోనే ఒక్కసారిగా వ్యాపించాయి. ముగ్గురు బయటకు రాలేక మంటల్లో చిక్కుకుని మృతి చెందారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. డీఎస్పీ రాజశేఖర్ రాజు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143